
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

నల్లగొండ

ఆదివారం 13 ఆగస్టు 2017

ఆస్పత్రి నిర్మాణ పనులపై కలెక్టర్ అసంతృప్తి



జిల్లాకేంద్ర ఆస్పత్రిలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిని శనివారం సందర్శించిన కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అక్కడి నిర్మాణ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పలు విభాగాలు సందర్శించి సూచనలు చేశారు.

6



కల్యాణ వైభోగమే



- నేడు వేల సంఖ్యలో వివాహాలు
- అశ్విని నక్షత్రం మంచి ఘడియలు
- ముస్తాబైన మండపాలు.. పురోహితులు, మేళాలకు గిరాకీ
- కళకళలాడిన వస్త్ర, బంగారు ఆభరణాల దుకాణాలు

7

ఆంధ్రజ్యోతి పరిశీలన



పుష్కర పనులు ఏడాదికే...

పుటుక్కు

సరిగ్గా ఏడాది కిందట కృష్ణా నదీ పరివాహకం పుష్కర భక్తులతో జన సంద్రాన్ని తలపించింది.. ఆ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఘాట్లు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించింది.. లక్షలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం ఆరు నెలల ముందు నుంచే పనులను మొదలుపెట్టారు. పుష్కర ఉత్సవం ముగిసి ఏడాది పూర్తయింది.. ఈ ఏడాది కాలానికే వేసిన రోడ్లు, ఘాట్లు అధ్వానంగా తయారయ్యాయి. రహదారులపై గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తుండగా, పుష్కరఘాట్లలో బురుద పేరుకపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఘాట్లు దెబ్బతింటున్నాయి. మరుగుదొడ్లు, మంచినీటి కోసం ఏర్పాటుచేసిన కుళాయిల ట్యాంకులు సైతం కూలిపోయాయి.

స్ప్రెడ్‌లో..

- పుష్కర ఉత్సవాలకు ఏడాది పూర్తి
- అప్పటి పనుల్లో నాణ్యత డొల్ల
- పనికి రాని ఘాట్లు
- మరుగుదొడ్లు ధ్వంసం
- కోట్లాది రూపాయలు దుర్వినియోగం
- అధ్వానంగా రహదారులు
- గుంతలతో రాకపోకలకు ఇబ్బందులు



వాడపల్లిలో ఆనవాళ్లు కోల్పోయిన మరుగుదొడ్లు




చనిపోయినా.. జీవిద్దాం

- అవయవదానంతో ఇతరులకు ఆయుష్షు
- ఉమ్మడి జిల్లాలో 216 మంది అవయవదాతలు
- అవగాహన కల్పిస్తున్న జీవన్‌దాన్
- నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం

8

● కిక్కిరిసిన రహదారులు



ఎన్‌హెచ్‌-65పై కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు

7



వైద్య సేవలు.. మెరుగుపడేనా?


దేవరకొండ: తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను ప్రత్యేక వైద్య నిపుణులను నియమించుటకు సన్నాహాలు చేపట్టింది. గిరిజన ప్రాంతమైన దేవరకొండ కమ్యూనిటీ ఆసుపత్రికి ఐదుగురు పీజీ వైద్య విద్యార్థులను డాక్టర్లుగా నియమించింది. దీంతోనైనా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుదన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకలుగా ఏర్పాటు అయినప్పటికీ ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రిగానే కొనసాగుతుంది. నూతనంగా వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించినా ప్రారంభానికి నోచుకోలేదు. మారుమూల గిరిజన ప్రజలు వైద్యానికి ఇబ్బందులుపడుతు న్నారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే సదుద్దేశ్యంతో పీజీ వైద్య విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 80 వేల వేతనంతో ఐదుగురు స్పెషలిస్టులైన వైద్యులను ఆసుపత్రికి నియామకం చేసింది.

పిల్లల వైద్యులతోపాటు సాధారణ, జనరల్, మత్తుమందు, ఆస్తమాతోపాటు ఇతర డాక్టర్లను నియామకం చేసింది. ఆసుపత్రిలో సూపరిం టెండెంట్ డాక్టర్ రాములునాయక్‌తోపాటు ముగ్గురు రెగ్యూలర్, నలుగురు కాంట్రాక్ట్ వైద్యులు విధులు నిర్వహి స్తున్నారు. 30 మంది సిబ్బందికిగాను 15 మంది సిబ్బందే విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత తీవ్రతరంగా ఉంది. ఈ ఆసుపత్రికి దేవరకొండతోపాటు పీఏపల్లి, కొండమల్లేపల్లి, చందంపేట, డిండి, నాంపల్లి, మర్రిగూడ మండలాల నుంచి ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. నెలకు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో 100 నుంచి 130 వరకు కాన్పులు చేస్తారు. తెలంగాణ ప్రభుత్వం అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకాలు ప్రవేశపెట్టడంతో ప్రసవాలకు వచ్చే గర్భిణీల సంఖ్య గణనీయంగా పెరిగింది.

స్పెషలిస్టు వైద్యుల నియామకంతోనైనా.. సేవలు మెరుగుపడేనా...

దేవరకొండ కమ్యూనిటీ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది కొరతతో రోగులు కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాలకు మెరుగైన వైద్యానికి తరలించే పరిస్థితి నెలకొంది. గిరిజన ప్రాంతమైన దేవరకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ఐదుగురు వైద్యులను నియమించింది. అందుకుగాను సరిఫడా స్కానింగ్‌తోపాటు ఆధునాతన ఆఫరేషన్ పరికరాలను సైతం ఏర్పాటు చేసింది. నూతనంగా వైద్యుల రాకతోనైనా దేవరకొండ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడుతాయన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు.

ఆసుపత్రికి వస్తే పట్టించుకోవడం లేదు.



కాలుకు దెబ్బతగిలింది. వైద్యం కోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే పట్టించుకునేవారులేరు. మొక్కుబడిగా సూది, రెండు గోలిలు ఇచ్చి పంపించారు.

- ఇస్లావత్ బద్దు,ఎర్రారం

నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి..



వైద్య సేవలు అందకపోవడంతో అనేక మంది మృతి చెందారు. అనేక పర్యాయాలు ధర్నాలు, రాస్తారోకోలు చేశాం. ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశాం. దేవరకొండ ఆసుపత్రిలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలి.

- బిజిలి లింగయ్య, దేవరకొండ

మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..



గిరిజన ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతుగా కృషి చేస్తా. దేవరకొండ ప్రాంతం వాసిని కావడంతో మరింత పట్టుదలతో పనిచేస్తా. కష్టపడి చదివి వైద్యుడిగా ఎదిగాను.

- డాక్టర్ జానకిరాములు, పీజీ వైద్య విద్యార్థి

నిరంతరం వైద్యసేవలు అందిస్తున్నాం..



ప్రభుత్వ ఆసుపత్రిలో నిరంతరం రోగులకు వైద్య సేవలు అందిస్తున్నాం. ఇటీవల ప్రభుత్వం ఐదుగురు పీజీ విద్యార్థులను అదనంగా నియామకం చేసింది. దీంతో మరింత వైద్య సేవలు విస్తృత పరచనున్నాం. వైద్యానికిగాను అన్ని రకాల పరికరాలు, మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి. ఎలాంటి ఇబ్బందులులేకుండా వైద్య సౌకర్యం కల్పిస్తున్నాం.

- డాక్టర్ రాములునాయక్, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్

భూ నిర్వాసితులందరికీ
పరిహారం


- లింగ్యానాయక్, ఆర్డీవో, దేవరకొండ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి: ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న రైతుల పరిహారం ప్రక్రియ పూర్తయిందా?
ఆర్డీవో: డిండి ఎత్తిపోతల, నక్కలగండి రిజర్వాయర్‌ల కింద 15 వేల 500ల ఎకరాల భూములు ముంపునకు గురవుతున్నాయి. 10 వేల ఎకరాల వరకు భూ నిర్వాసితులకు పరిహారం అందచేశాం. నూతన చట్టం ప్రకారం అందరికి పరిహారం అందజేస్తాం. ఆందోళన చెందవద్దు.
ఆంధ్రజ్యోతి: డిండి ఎత్తిపోతల పనులలో జాప్యానికి కారణం ఏమిటి?
ఆర్డీవో: డిండి ఎత్తిపోతల రిజర్వాయర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కిష్టరాయన్‌పల్లి, శివన్నగూడెం రిజర్వాయర్‌ల కింద పరిహారంలో జాప్యం జరిగింది. అందిరికి పరిహారం అందిస్తాం.
ఆంధ్రజ్యోతి: డివిజన్‌లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములమాటేమిటి?
ఆర్డీవో: ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కేసులు నమోదు చేస్తాం. భూములను గుర్తించి కంచె ఏర్పాటు చేస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: రేషన్ సరుకులు పక్కదారి పడకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?
ఆర్డీవో: రేషన్ దుకాణాలపై నిఘా ఏర్పాటుచేశాం. సరుకులను పక్కదారి పట్టిస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటాం. ప్రజలు సమాచారం అందించాలి.
ఆంధ్రజ్యోతి: గ్రీవెన్స్‌డేలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కారంలో జాప్యం జరుగుతుందన్నారు.
ఆర్డీవో: ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంతోపాటు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్‌డే నిర్వహించి ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరిస్తున్నాం.
ఆంధ్రజ్యోతి: వాటర్‌గ్రిడ్ పనులు ఎలా కొనసాగుతున్నాయి?
ఆర్డీవో: డివిజన్‌లోని పీఏపల్లి మండలం కోదండాపురం వద్ద వాటర్‌గ్రిడ్ పనులు కొనసాగుతున్నాయి. సంపు నిర్మాణ పనులు పూర్తికావ స్తున్నాయి.
ఆంధ్రజ్యోతి: దేవరకొండ నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారా?
ఆర్డీవో: దేవరకొండ నియోజకవర్గంలో మొదటి విడతగా 400ల ఇళ్లు మంజూరు కాగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

- దేవరకొండ


తుప్పుపట్టిపోతున్నాయ్..!

నల్లగొండ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు స్టేషన్‌లోనే ఏళ్లుగా అలాగే ఉన్నాయి. దీంతో స్టేషన్‌లో ఉన్న ఆటోలు, ద్విచక్రవాహనాలు ఎండకు ఎండి.. వానకు తడిసి తుప్పుపట్టిపోతున్నాయి..

మన దేవాలయం

కొప్పోలు గ్రామస్థుల ఆరాధ్యదైవం ముత్యాలమ్మ



గుర్రంపోడు: మండలంలోని కొప్పోలు గ్రామంలోని ముత్యాలమ్మను గ్రామస్థులు ఇలవేల్పుగా కొలుస్తున్నారు. చెరువు కట్టపై వెలిసిన ముత్యాలమ్మ గ్రామంలో ఎలాంటి కీడు జరుగకుండా కాపాడుతుందని గ్రామస్థుల నమ్మకం. ప్రతి మంగళ, ఆదివారం అమ్మవారికి కల్లుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రావణ మాసంలో అమ్మవారికి పెద్దఎత్తున చీరలు, భోనాలు సమర్పిస్తారు. క్రీస్తుశేషులు కస్తూరి శకుంతల జానకిరాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు కస్తూరి చరన్ నూతనంగా దేవాలయాన్ని నిర్మించారు.

శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు చేస్తాం



గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు చేస్తాం. అమ్మవారికి భోనాలు సమర్పించిన తరువాత మరుసటి రోజున గ్రామంలో వనవాసం వెళ్తాం. కొత్తగా పెళ్లయిన జంట అమ్మవారిని దర్శిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

- కస్తూరి చరన్, భక్తుడు

20 ఏళ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేదు



మర్రిగూడ: 20 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లుగా పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమకు గుర్తింపు ఇవ్వడంలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలల్లోని చెత్తా,చెదారంతోపాటు, విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తునాం. మాతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. కానీ నెలకు రూ. 1500 వేతనం చెల్లిస్తున్నారు. తమకు క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత ఇంతవరకు ప్రభుత్వం అమలు చేయలేదు. నిత్యం పాఠశాలల్లో స్వీపర్లుగా పనిచేస్తూ చాలి, చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. కుటుంబ పోషణ భారంగా ఉండడంతో తప్పనిసరిగా పాఠశాలల్లో పనిచేస్తున్నాం. ఉద్యోగ భద్రత వస్తుందనే నమ్మకంతో విధులు నిర్వహిస్తున్నాం.

ఉద్యోగ భద్రత లేదు...



20 ఏళ్ల నుంచి పాఠశాలల్లో స్వీపర్లుగా పనిచేస్తున్న ప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపులేదు. వెట్టిచాకిరి చేయించుకుంటు న్నారే.. తప్పా మా వేతనాలు పెంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. దీంతో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నాం.

-బాలోజీ, మండల పాఠశాలల స్వీపర్ల అధ్యక్షుడు

గంజాయి పట్టివేత

నల్లగొండ క్రైం: జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని పట్టుకున్న సంఘటన శనివారం జరిగింది. సీఐ తుల శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం హనుమాన్ నగర్‌కు చెందిన రాగిళ్ల నరసింహ అనే వ్యక్తి 300 గ్రాముల గంజాయిని విక్రయిస్తుండగా పట్టుకుని సీజ్ చేశారు. అతనితో పాటు గంజాయిని కొనుగోలు చేస్తున్న హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన షేక్ ఖాదర్‌ను కూడా అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

సాయిఉడ్‌వర్క్ సెంటర్‌లో చోరీ

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని చర్చిబజార్‌లో గల సాయిఉడ్‌వర్క్ సెంటర్ వెనుకభాగం నుంచి శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఉడ్‌సెంటర్‌లో నిల్వ ఉన్న అల్యూమిలియం పార్టిషన్‌కు ఉపయోగించే రాడ్లను తస్కరించుకెళ్లారు. చోరీకి గురైన అల్యూమిలియం రాడ్ల విలువ సుమారు రూ.40వేల వరకు ఉంటుందని ఉడ్‌సెంటర్ నిర్వాహకుడు వంగాల సాయికుమార్ పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట : సామేల్



సమావేశంలో మాట్లాడుతున్న సమామేల్

శాలిగౌరారం: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుక బడిన తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుంచడానికి సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారన్నారు. ఆకుపచ్చ తెలంగాణ లక్ష్యంగా హరితహారం కార్యక్రమం చేపట్టినందున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. టీఆర్ఎస్ నాయకులు చామల సుదర్శన్‌రెడ్డి, చామల వెంకటరమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బాకి వెంకన్న, గిరిగాని యాదగిరి, వేముల లక్ష్మణ్, చామల సురేందర్‌రెడ్డి, మాగి రవి, బోడ అశ్వినికుమార్, పడాల రమేష్, నర్సయ్య ఆయన వెంట ఉన్నారు.

పచ్చల సోమేశ్వరాలయాన్ని పునర్నిర్మించాలి



ఇనుపాములలో సోమేశ్వరాలయ విగ్రహాలను పరిశీలిస్తున్న శివనాగిరెడ్డి

ఇనుపాముల(కేతేపల్లి): క్రీ.శ.12, 13 శతాబ్దాల్లో నిర్మితమైన ఇనుపాముల శ్రీపచ్చల పార్వతీ సోమేశ్వరాలయాన్ని ప్రభుత్వం పునర్నిర్మించాలని కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ సీఈవో ఈమని శివనాగిరెడ్డి స్థపతి కోరారు. 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా గత ఐదేళ్ల క్రితం తొలగించిన ఈ ఆలయ విడిభాగాలను స్థానిక మల్లన్న గుట్ట వద్ద పెట్టారు. శనివారం ఈమని శివనాగిరెడ్డి ఆలయ విడిభాగాలను సందర్శించి వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అద్భుత శిల్పశైలి కలిగిన పచ్చల పార్వతీ సోమేశ్వరాలయం ఇక్కడ ఉండడం ఈ ప్రాంతానికి వన్నెతెస్తుందన్నారు. ప్రాచీన ఆలయాన్ని తొలగించిన అధికారులు దాన్ని తక్షణం పునర్నిర్మించాల్సి ఉందన్నారు. కందూరు చోళుల శిల్పశైలికి అద్దంపట్టే సోమేశ్వరాలయ విడిభాగలు ఏళ్ళ తరబడి వృధాగా పడి ఉండడం వల్ల అవి వాటి ప్రాచీనతను కోల్పోయే ప్రమాదముందన్నారు. నిత్య పూజలు అందుకోవాల్సిన దేవతామూర్తుల విగ్రహాలు ఎండకు ఎండి, వానకు తడుస్తూ ఉండడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఈ ఆలయ పునర్నిర్మాణానికి చొరవచూపాలని ఆయన కోరారు. ఆయన వెంట తెలుగు అధ్యాపకుడు టంగుటూరి సైదులు, గునుగుంట్ల సైదులు, సుంకి సతీస్, దేవులపల్లి సందీప్ ఉన్నారు.

24మంది ఏఆర్ఎస్ఐలకు పదోన్నతి



ఆర్ఎస్ఐలుగా పదోన్నతి పొందిన బెటాలియన్ పోలీసులు

నల్లగొండ క్రైం: అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో పనిచేస్తున్న 24 మంది ఏఆర్ ఎస్ఐలకు ఆర్ఎస్ఐలుగా పదోన్నతి కల్పిస్తూ బెటాలియన్స్ ఐజీ బిస్తా ఆదేశాల మేరకు 12వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్ శనివారం ఉత్తర్వుల కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, ఉన్నతంగా పనిచేసి బెటాలియన్ పేరు నిలబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కరాటేలో వివేక్‌తేజకు కాంస్య పతకం



కాంస్య పతకం అందుకుంటున్న వివేక్ తేజ

నల్లగొండ స్పోర్ట్స్: ఇండోనేషియాలో 9 నుంచి 12వరకు జరిగిన మూడో ఓపెన్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో నల్లగొండ పట్టణానికి చెందిన వివేక్‌తేజ కాంస్య పతకం సాధించారు. సీనియర్ కుమితే 84 కేజీల విభాగంలో పోటీ పడి ఈ పతకాన్ని సాధించారు ఇండోనేషియా కరాటే పోటీలకు భారతదేశం నుంచి వెళ్లిన వారిలో వివేక్‌తేజ ఒకరు. ఛాంపియన్‌షిప్‌లో అత్యంత ప్రతిభ కనబర్చి ప్రత్యర్థులను అన్ని విభాగాల్లో ఖంగు తినిపించారు. అంతర్జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన వివేక్‌తేజ నల్లగొండ జిల్లా వాసి కావడం ఎంతో గర్వకారణం. గతంలో పలు దేశాల్లో జరిగిన పోటీల్లో పాల్గొని పతకాలను అందుకున్నాడు. కాంస్య పతకం సాధించడంపై క్రీడాభిమానులు, బంధువులు అభినందించారు.

ఎంబీసీలో కులాలను గుర్తించి న్యాయం చేస్తాం

నకిరేకల్: ఎంబీసీలో వెనుకబడిన కులాలను గుర్తించి న్యాయం జరిగేందుకు కృషి చేస్తున్నామని ఎంబీసీజాతీయ అధ్యక్షుడు కేసీ. కాళప్ప అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంబీసీలను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ.1000కోట్ల నిధులు కెటాయించారని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత సాహసానికి పూనుకోలేదన్నారు. ఎంబీసీలో 100 కులాలు ఉన్నాయని బీసీ కమీషన్ బీసీ కమీషన్ ద్వారా ఎంబీసీలు ఉన్నకులాలను లెక్కలు తేల్చేందుకు జిల్లాలోపర్యటిస్తున్నారని తెలిపారు. సమావేశంలో జాతీయ ఉపాధ్యాక్షుడు నేతి కార్ ప్రేమ్‌లాల్, ప్రధానకార్యదర్శి సంగెం సూర్యరావు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

నకిరేకల్: పట్టణంలోని తాటికల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. విగ్రహ దాత నలగాటి ప్రసన్నరాజ్ విజయలక్ష్మి, స్థల దాత గింజల మట్టారెడ్డి, దేవాలయ నిర్మాణ దాత శ్రీరాముల రాదాకృష్ణ అరుణలు కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెండెం ధనలక్ష్మి సదానందం, ఎంపీపీ లింగాల మల్లీశ్వరి వెంకన్న, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గింజల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, కొండ జానయ్యగౌడ్, పోతుల రాములు, ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, కొండ శ్రీను ఉన్నారు.

వ్యక్తిపై దాడి : నగదు అపహరణ

నల్లగొండ క్రైం: వ్యక్తిపై దాడి చేసి నగదును అపహించిన ఘటన పట్టణంలో శనివారం వెలుగులోకి వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రి జిల్లా కేంద్రానికి చెందిన పోతనబోయిన శ్రీనివాస్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో ప్రయాణంలో భాగంగా హైదరాబాద్ నుంచి నల్లగొండకు వచ్చి నల్లగొండలో దిగి ఆటోలో హైదరాబాద్ రోడ్‌కు వెళ్లాలని చెప్పాడు. అయితే గడియారం సెంటర్ దాటివేసి ఆటో దేవరకొండ రోడ్‌కు వెళ్తుండడంతో అనుమానం వచ్చిన శ్రీనివాస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎదుట ఉన్న స్టేజీ వద్ద ఆటో ఆపించి ఆటో నుంచి కిందకు దిగాడు. ఇది గమనించిన ఆటో డ్రైవర్, ఆటోలోనే అతడితో ఉన్న మరో ఇద్దరు కలిసి కిందకు దిగిన ప్రయాణికుడు శ్రీనివాస్‌ను బాగా కొట్టి అతడి వద్ద ఉన్న నగదును, సెల్ ఫోన్‌ను గుంజుకుని, కళ్లద్దాలను కూడా పగులగొట్టారు. ఇంకా శ్రీనివాస్‌ను రాయితో కొట్టి, కత్తి చూపించి పొడిచి చంపుతామని బెదిరించారు. ఆ తర్వాత బాధితుడు శ్రీనివాస్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అతివేగంతో ప్రైవేట్ బస్సు బోల్తా

● 12మందికి గాయాలు

కట్టంగూర్: అదుపు తప్పి బోల్తా పడటంతో 12మందికి గాయాలయ్యాయి. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున ఏపీ28టీడీ1845 నంబరు గల ప్రైవేట్ ట్రావెల్స్ హైదరాబాద్ నుంచి సుమారు 40మంది ప్రయాణికులతో విశాఖపట్నానికి బయలుదేరింది. మార్గమధ్యలో అయిటిపాముల వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పశ్చిమగోదావరి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాస్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన జగన్‌తో పాటు రాజమండ్రికి చెందిన శర్మ, శ్రీనివాస్, అశోక్, రాజేందర్‌కుమార్, అజయ్, హైదరాబాద్‌కు చెందిన కిరణ్, ప్రకాష్, కాకినాడకు చెందిన బుచ్చిరాజు, భీమవరానికి చెందిన అరుణ్‌కుమార్, నిజామాబాద్‌కు చెందిన వెంకటరమణకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డవారిని చికిత్స కోసం నకిరేకల్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు వెంటనే విజయవాడకు వెళ్లే బస్సులను, కార్లను ఆపి ప్రయాణికులను పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కట్టంగూర్ ఎస్ఐ రంజిత్ తెలిపారు. జాతీయ రహదారి పక్కన బోల్తా పడిన బస్సును పోలీసులు రెండు క్రేన్ల సాయంతో పైకి తీస్తుండగా సుమారు గంట పాటు ట్రాఫిక్ స్తంభించింది.



బస్సును పైకి తీస్తున్న క్రేన్లు

టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వర్కాల కిరణ్

నాంపల్లి: టీపీసీసీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా మండల కేంద్రానికి చెందిన వర్కాల కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఏఐసీసీ సభ్యురాలు, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి పాల్వాయి స్రవంతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నత్తనడకన డిండి ఎత్తిపోతల పనులు

● గంగిడి మనోహర్‌రెడ్డి

మునుగోడు: కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగా డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు పూర్తిగా నత్తనడకన సాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మునుగోడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు, దేవరకొండ, నల్లగొండ పరిసర ప్రాంతాల్లో తాగు, సాగు నీటిసమస్యలు, ఫ్లోరిన్ వంటి దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు నీటి లభ్యతపై ప్రభుత్వం ఇప్పటికి స్పష్టత చూపడం లేదర్నారు. దీంతో లక్ష ఎకరాలకు సాగు నీరు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనుల ప్రారంభం పేరుతో ఏర్పాటు చేసిన సభ ముఖ్యమంత్రికి ఎన్నికల ప్రచార సభగా మారిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇ- కేటగిరి వర్గాలకు ఫీజురియంబర్స్‌మెంట్ అమలు చేస్తామనే ప్రయత్నాలు వెంటనే ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. ఈ చర్యలు పేద, బడుగు, బలహీనవర్గాలను మోసం చేయడమేనని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గంలో కనీస సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. మూన్నెళ్లుగా ఈ ప్రాంతంలో కృష్ణానీరు సరఫరా కావడంలేదని తెలిపారు. ఈ సమస్యపై అధికార యంత్రాంగం, ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ స్వతంత్రంగానే రంగంలో నిలిచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునే ఆలోచన తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్ రెడ్డి

వచ్చే ఎన్నికలకు సమాయత్తం...

2019 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ పార్టీ సమయత్వం అయ్యేందుకు అందరూ కంకణబద్ధులు కావాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చ రాష్ట్ర ఇన్‌చార్జీ గంగిడి మనోహర్‌రెడ్డి నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం మునుగోడులో జరిగిన బీజేపీ యువమోర్చ అసెంబ్లీ పదాధికారులు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే రెండు నెలల్లో యువమోర్చ ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ బత్తుల విజయ్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సోమ నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి, నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జి మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సూరేపల్లి శివాజీ, ఉపాధ్యక్షుడు ఎ.రాములు, బీజేపీ మునుగోడు మండల అధ్యక్షుడు బొడిగె అశోక్, యువమోర్చ మండల అధ్యక్షుడు సుధాకర్, నాయకులు దుబ్బ జల్లయ్య, గజ్జెల బాలరాజు, నరేందర్, రాజారాం, నర్సింహ, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఖాతా తెరిచేందుకు ఇబ్బందులు'

చండూరు: మండలంలోని గట్టుప్పల ఏపీజీవీబీ అధికారులు చేనేత కార్మికులకు సంబంధించిన ఖాతాలను తెరిచేందుకు సమకరిస్తలేరని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుపల్లి శంకరయ్య పేర్కొన్నారు. శనివారం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం త్రిఫ్ట్‌ఫండ్ స్కీం క్రింద 3 వేల మంది లబ్దిదారులకు చేయూత ఇవ్వనుందని ఆయన తెలిపారు. కాగా బ్యాంకు అధికారులు మాత్రం రోజుకు ముగ్గురు కన్నా ఎక్కువ మందికి ఖాతాలను ఇవ్వమని చెపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటామని చెపుతుంటే అధికారులు సహకరించడంలేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వమే చొరవచూపి ఖాతాలను తెరిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట కృష్ణ, పగిళ్ల శంకర్, చెరుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

ఐక్యవేదిక ఆవిర్భావసభను జయప్రదం చేయాలి

● రైతుసంఘం జిల్లా కన్వీనర్ బండా శ్రీశైలం

చండూరు: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆవిర్భావసభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కన్వీనర్ బండా శ్రీశైలం కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని చినవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 23న సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఈ నెల 14న చండూరులో సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని, కావున ప్రజా సంఘాల నేతలు, మేధావులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి మల్లేశం, పగిళ్ల భిక్షం, లింగయ్య, మొగుదాల వెంకటేశం, బొట్ట శివ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంద్రపాటి ముత్యాలమ్మ

పంచమ వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

చండూరు: మండల కేంద్రంలోని మునుగోడు రోడ్డులో గల ఇంద్రపాటి ముత్యాలమ్మ దేవాలయంలో శనివారం పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు రావిరాల ఓంకారం ఆధ్వర్యంలో వార్షికోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలను చేపట్టారు. వేద పండితులు చిలువేరు హరికిషన్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మొదట గణపతి పూజ, తదనంతరం అమ్మవారిని పంచామృతంతో అభిషేకించారు. దేవాలయ ప్రాంగణంలో హోమం చేపట్టారు. అనంతరం అన్నధానం చేపట్టారు. ఈ వార్షికోత్సవం గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, చిలుకూరి అశోక్ , కల్లెట్ల మారయ్య, కోడి వెంకన్న, కర్నాటి శ్రీనివాసులు, దూస గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'మండలం కోసం పోరాడే నేతలనే ప్రజలు విశ్వసిస్తారు'

చండూరు: మండలం కోసం పోరాడే నేతలనే ప్రజలు విశ్వసిస్తారని మండల సాధన కమిటీ కోకన్వీనర్ భీమగాని మల్లేశం, సభ్యులు బీపీఎల్ గౌడ్ అన్నారు. శనివారం చేపట్టిన 306వ రోజు నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నాలు చేసే వారిని మండల ద్రోహులుగా గుర్తిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కొండాపురం, చిల్లాపురం గ్రామాలకు చెందిన నాయకులు గిరి భిక్షం, శేఖర్, పున్న క్షత్రజ్ఞ, పర్వానాయక్, రమేష్ నేత, పగిళ్ల యాదయ్య, సీహెచ్ ధనంజయ, సుధాకర్, వాసు, బుచ్చయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

'బలవంతపు సంతకాలు తీసుకుంటే సహించేదిలేదు'



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

మర్రిగూడ: భూసేకరణ పేరుతో రైతుల నుంచి బలవంతంపు సంతకాలు తీసుకుంటే సహించేదిలేదని టీడీపీ జిల్లా ప్రచారకార్యదర్శి దోమల వెంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడ రిజర్వాయర్ ముంపు బాధితులకు పరిహారం చెల్లించకుండా గ్రామసభల పేరుతో రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించకుండా రోజుకో కొత్త జీవోలు అమలు చేస్తూ పరిహారం చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం రిజర్వాయర్ కింద ఉన్న భూములను రైతులు 15 సంవత్సరాలుగా సాగు చేసుకోవచ్చునని, వారిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయమని చెబుతూనే రైతులను సాగు చేసుకోకుండా తరచూ రిజర్వాయర్ పేరుతో అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు. ఎకరాకు రూ. 15 లక్షలు, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఈద కృష్ణయ్య, మండల మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండీ.షర్ఫుద్దిన్, గ్యార నర్సింహ, అశోక్, మోహిన్‌పాష, నర్సింహ పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల నవీకరణ



భూ వివరాలు సేకరిస్తున్న వీఆర్వో

మునుగోడు రూరల్: రెవెన్యూ రికార్డుల నవీకరణలో భాగంగా శనివారం మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామంలో రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. గ్రామ రెవెన్యూ అధికారి శ్రీశైలం ఇంటింటికి వెళ్లి భూ వివరాలను సేకరించినట్లు ఆయన తెలిపారు.

కోతకు గురైన రోడ్డు

మునుగోడు రూరల్: నల్లగొండ-మునుగోడు రోడ్డులోని హైలెవల్ బ్రిడ్జీ పక్కన కృష్ణా పైప్ లైన్ పగలడంతో దాని మరమ్మతు కోసం మట్టిని తవ్వారు. పక్కనే ఉన్న రేలింగ్ రాతికట్టడాన్ని తొలగించి మళ్లీ కట్టకపోవడంతో వర్షం వచ్చినప్పుడు రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది.



కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

నల్లగొండ క్రైం : 9542011744
నల్లగొండ టౌన్ : 9441848394
నల్లగొండ అర్బన్ : 9948264839
నల్లగొండ రూరల్ : 9948131477
నల్లగొండ కల్చరల్ : 9989561808
స్టాఫ్ ఫొటోగ్రాఫర్ : 9885651126
రామగిరి : 9848981518

ఓటర్లు ప్రశ్నిస్తేనే
ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

● అభివృద్ధి భారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కృష్ణ

రామగిరి: ప్రజాస్వామ్యంలో ఓటర్లు తాము ఓటు వేసిన ప్రజాప్రతినిధులను ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నప్పుడే ప్రజాస్వామ్యం సాఫీగా సాగుతుందని అభివృద్ధి భారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు ప్రశ్నించనంత కాలం నాయకులు తమకెదురు లేదన్నట్లుగా పాలన కొనసాగిస్తుంటారని అన్నారు. దాంతో రాజ్యమంతా అప్రజాస్వామ్యంగా మారుతుందన్నారు. సమాజంలో మార్పు తెచ్చేందుకే అభివృద్ధి భారత్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. తమ పార్టీ ధన బలం లేకున్నా జనం కోసం బలంగా ముందుకు వస్తుందన్నారు. ఈ పార్టీని ఆదరిస్తే రాబోయే రోజుల్లో అవినీతిపాలనకు చరమగీతం పాడతామన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి బీపంగి హరిబాబు, జిల్లా కార్యదర్శి బొజ్జ మధు, యువజన సంఘం అధ్యక్షుడు ఆకారపు సహదేవ్, గిరి పాల్గొన్నారు.



ట్రావెల్స్‌ను ప్రారంభిస్తున్న అమరేందర్‌రెడ్డి,

అర్చన ట్రావెల్స్ ప్రారంభం

నల్లగొండటౌన్: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అర్చన ట్రావెల్స్‌ను శనివారం రెడ్‌క్రాస్ ఛైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చాడ కిషన్‌రెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవిదేశాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం ట్రావెల్స్‌ను ఏర్పాటు చేసి టికెట్ బుకింగ్ సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్చన ట్రావెల్స్ ఇప్పటికే రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్ట్ రంగంలో రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. అలాంటి సంస్థ జిల్లా కేంద్రంలో బ్రాంచిని ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమైందన్నారు. కార్యక్రమంలో అర్చన ట్రావెల్స్ నిర్వాహకుడు విద్యాసాగర్, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ ఎ.మస్తాన్‌బాబు, కె.సుధీర్, కృష్ణమాచారి, నాగులవంచ ఆనంద్ పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

'ఏకలవ్య'లో కృష్ణాష్టమి వేడుకలు

నల్లగొండ విద్య: జిల్లాకేంద్రంలోని శివాజీనగర్‌లో ఉన్న ఏకలవ్య ఫౌండేషన్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నికృష్ణుడి వేషధారణ, గోపికల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, డైరెక్టర్లు గింజల నరేందర్‌రెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి, మేకల గౌతమ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న ఛైర్‌పర్సన్ లక్ష్మి

రామగిరి: మునిసిపల్ కార్యాలయంలో పర్మినెంట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సుమారు 300మంది కార్మికులకు 2015-16 సంవత్సరాలకు సంబంధించి బట్టలు, నూనె, చెప్పులు, గ్లౌజులు, మాస్కులు వంటి సామగ్రిని మునిసిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, కమిషనర్ రాజేందర్‌కుమార్‌తో కలిసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. కార్మికుల పని విధానం వల్లే పట్టణం ఎంతో శుభ్రంగా ఉంటుందని, అదే ఒక రోజు విధులకు హాజరు కాకపోతే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. అలాంటి కార్మికులపై సానుకూల దృక్పథంతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉన్నతాధికారులకు సూచించారు. తాము పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటికే రెండుసార్లు కార్మికులకు దుస్తులు, ఇతర సామగ్రిని అందజేసినట్లు పేర్కొన్నారు. 2016-17 సంవత్సరానికి సంబంధించిన దుస్తులు కూడా జనవరిలోగా అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఈఈ కందుకూరి వెంకటేశ్వర్లు, డీఈ రాములు, కౌన్సిలర్లు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుకను అణచివేస్తున్న ప్రభుత్వం

● టీజేఏసీ కోకన్వీనర్ సైదులు

నల్లగొండ విద్య: ప్రజాస్వామిక విలువల పునాదిగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన స్వయం పాలకులు ప్రజా గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లేనని టీజేఏసీ జిల్లా కోకన్వీనర్ పందుల సైదులు అన్నారు. తూప్రాన్‌పేట వద్ద కోదండరాంను, జేఏసీ నాయకులను అరెస్ట్ చేసినందుకు నిరసనగా టీజేఏసీ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండు రోజుల స్ఫూర్తి యాత్రకు అనుమతించి రాత్రికి రాత్రే రద్దు చేయటమంటే రాచరిక విధానాలే తప్ప ప్రజాస్వామిక విధానం కాదన్నారు. కేసీఆర్ నిరంకుశ విధానాలకు స్వస్తి పలకటానికి ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఉద్యమం నాటి వేడిని ప్రజల్లో రగిలించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రభుత్వం వెంటనే కోదండరాంకు, టీజేఏసీ నాయకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీజేఏసీ నాయకులు బొమ్మరబోయిన కేశవులు, పుచ్చకాయల నర్సిరెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, వెంక న్న, శ్రీనివాస్, అక్రం, హరీందర్, గిరి, మురళి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తియాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం

టీజేఏసీ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో తలపెట్టిన జేఏసీ స్ఫూర్తి యాత్రను అడ్డుకోవటం టీఎస్‌యూ జిల్లా ఇన్‌చార్జి కొండేటి మురళి, లింగంపల్లి నవీన్ అన్నారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిగించినా లోపాలను ప్రజలకు తెలియజేసి ప్రజాకోర్టులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు సమి, వెంకటేష్, ప్రశాంత్, జానయ్య పాల్గొన్నారు.



పట్టణంలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

నల్లగొండ అర్బన్: కోదండరాంను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు వేముల గోపీనాథ్, సిహెచ్ సుధాకర్‌రెడ్డి, చింతా నరసింహులు తదితరులు తీవ్రంగా ఖండించారు.

చెట్లు పెంచి కరువును పారదోలాలి

● ఎంపీపీ కృష్ణయ్య

కనగల్: ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి కరువును పారదోలాలని ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య సూచించారు. శనివారం బచ్చన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బండమీదిగూడెం గ్రామ కుంటకట్టకు హరితహారంలో భాగంగా సుమారు 2 వందల యూకలిప్టస్ మొక్కలను సీఐ రమేష్‌కుమార్‌తో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పచ్చదనం ఉన్నచోట సకాలంలో వర్షాలు కురిసి సంమృద్ధిగా పంటలు పండుతాయని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం పథకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామల్లోని ఖాళీ స్థలాలు, వ్యవసాయ భూముల గెట్లపై అధిక సంఖ్యలో మొక్కలను నాటి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ నర్సింహులు, సర్పంచ్ జడిగల స్వామినాథ్, రైటర్ వెంకన్న, నాయకులు బండమీది అంజయ్య, కట్ట శ్రీను, హోంగార్డు కాశయ్య, మోహన్, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీపీ కృష్ణయ్య, సీఐ రమేష్‌కుమార్



ఆలయ పరిసరాల్లో సంచరిస్తున్న శునకాలు



భక్తుల కూర్చున్న చోట తిరుగుతున్న కుక్కలు

శునకాలతో భక్తుల ఇక్కట్లు

కనగల్ మండలంలోని దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గుంపులుగా సంచరిస్తూ భక్తులకు ఇక్కట్లు కలిగిస్తున్నా యి. ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు కుక్కల బెడద సమస్యగా మారింది.

కనగల్●

లీడర్ వాయిస్...



క్రిమీలేయర్ విధానాన్ని ఎత్తివేయాలి

● బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీపేందర్

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు లేని క్రిమిలేయర్ విధానాన్ని బీసీ ఉద్యోగులకు కల్పించడం వారికి శాపంగా మారింది. ఈ క్రిమీలేయర్ విధానంతో బీసీ ఉద్యోగులు ఉన్నత కొలువుల పొందలేకపోతున్నారు. అదేవిధంగా బీసీ ఉద్యోగుల ఆదాయ పరిమితి రూ.15 లక్షల వరకు పెంచాలి. జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించాలి. బీసీలను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నుంచి మినహాయించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై సానుకూలంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

●రామగిరి

నీటి సమాచారం

ఉదయం: ఆర్పీ రోడ్, పెద్దబండ, దారుషఫా కాలనీ, మిర్యాలగూడ రోడ్, బొట్టుగూడ, గొల్లగూడ, అలకాపురి కాలనీ, గరుడాద్రి కాలనీ, జామ మసీదు, మునుగోడు రోడ్ హౌజింగ్ బోర్డ్ కాలనీ, అక్కచల్మ, ఏసురత్నం ఏరియా, శ్రీనివాస కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ.

సాయంత్రం: పద్మావతి కాలనీ, ఆర్టీసీ కాలనీ, శివరాం నగర్, వెంకటసాయి గార్డెన్, దారుషఫా కాలనీ, అన్సారి కాలనీ, బషీర్‌బాగ్ చౌరస్తా.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 40, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 40, దొండకాయ 20, వంకాయ 40, పొట్లకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 70, క్యాప్సికం 60, గోకరకాయ 40, పచ్చిమిర్చి 80, క్యారెట్ 40, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 60, ఉల్లిగడ్డ 15.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఆదివారం సెలవు

హెచ్‌పీ: ఆదివారం సెలవు

ఇండేన్: ఆదివారం సెలవు

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - లై
పీవీఎన్ - నేనే రాజు నేనే మంత్రి
నటరాజ్ - జయ జానకి నాయక

(రామగిరి)

ఆంధ్రజ్యోతి * నాగార్జునసాగర్ 4
jyothimiryalguda
@gmail.com
నల్లగొండ ● ఆదివారం 13 ఆగస్టు 2017

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసులు

నిడమనూరు: పీఆర్టీయూ సంఘం మండల అధ్యక్షుడిగా నిడమనూరుకు చెందిన పాంపాటి శ్రీనివాసులు నాల్గో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మండల పరిధిలోని శాఖాపురంలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కొప్పోజు శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, కార్యదర్శిగా మండలి రవికుమార్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా సుకన్య, కార్యదర్శిగా సృజన ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పణికుమార్, కృష్ణారెడ్డి, జానారెడ్డి వ్యవహరించారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

పట్టించుకోని అధికారులు

పెద్దవూర: మండల కేంద్రంలోని గర్నెకుంట రోడ్డులో పెద్ద వాగు సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ రహదారిపై ప్రమాదకరంగా మారింది. ఇటీవల పెద్దవాగు బిడ్జిని ఎత్తులేపి నిర్మించడంతో రోడ్డు వెడల్పు పెరిగింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు ప్రక్కకు దీనికి తోడు మూల మలుపు ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇరువైపులా కంపచెట్లు పెరిగి దగ్గరకు వచ్చే వరకు ట్రాన్స్ ఫార్మర్ కనిపించడంలేదు. లెవన్ కేవీ వైర్లు కూడా చేతి కందే ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. సమీప పొలాల రైతులు మూగజీవాలను తోలుకొని వెళ్లే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు తగులుతున్నట్లు పేర్కొంటున్నారు. గిర్ని బావిదారిలోని ట్రాన్స్ ఫార్మర్‌కు ఎలాంటి రక్షణ వలయం లేక ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు తెలిపినప్పటి ఫలితం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


రహదారి వెంట ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి



మండల కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. రక్షణ వలయాలు ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలి.

-ఎండీ జమీల్, పెద్దవూర

ఇంటర్వ్యూ



సమగ్ర భూ సర్వేతో రైతులకు మేలు

విజయ్‌కుమార్, తహసీల్దార్

ఆంధ్రజ్యోతి: రైతులకు ఈ-పాసుపుస్తకాలు అందించటానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

తహసీల్దార్: త్వరలో రైతులకు అందించే ఈ-పాసుపుస్తకాల కోసం గ్రామాల్లో సమగ్ర భూసర్వేను నిర్వహిస్తున్నామని దీనితో రైతులకు మేలు జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: పాత రెవెన్యూ రికార్డులను ఎలా సరిచేస్తున్నారు?

తహసీల్దార్: రెవెన్యూ అధికారులు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి భూవివరాలు సేకరించి వాటి ఆధారంగా రెవెన్యూ రికార్డులను ఆన్‌లైన్‌లో సరిచేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఈ-పాసుపుస్తకాలతో రైతులకు ఎలాంటి మేలు జరుగుతుంది?

తహసీల్దార్: ఈ పాసుపుస్తకాతో రైతులకు సంక్షేమపథకాలను, ప్రభుత్వ సబ్సిడీలను అందించేందుకు రికార్డులకు, భూమికి మధ్య వ్యత్యాసం ఉండటంతో సమస్యలు తలెత్తకుండా ఈ పాసుపుస్తకాలు దోహదపడతాయి.

● పెద్దవూర

సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ ధ్యేయం



పీఆర్టీయూ సమావేశంలో మాట్లాడుతున్న భిక్షంగౌడ్

నిడమనూరు: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయడమే ధ్యేయంగా పీఆర్టీయూ సంఘం పని చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని శాఖాపురంలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి నర్సింహరెడ్డి, రాష్ట్ర బాధ్యులు నర్సింగ కాశయ్య, పల్రెడ్డి, తాడూరి నర్సింహచారి, ఎంఈవో బాలునాయక్, ఎంపీడీవో వెంకటాచారి, మండల అధ్యక్షుడు పాంపాటి శ్రీనివాసులు, యుగంధర్‌రెడ్డి, కుబేరుడు, రవీందర్‌రెడ్డి, తోకల సైదులు, అశోక్‌రెడ్డి, అక్కి మోహన్, ఉన్నం నరెందర్, చెన్ను వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను కాపాడుకోవాలి: ఎస్ఐ

హాలియా: ఆడపిల్లలను కాపాడుకునే దిశగా గ్రామీణ వైద్యులు ప్రజల్లో చైతన్యం తేవాలని హాలియా ఎస్ఐ సతీష్ అన్నారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం పదో వార్షికోత్సవం సందర్భంగా హాలియాలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తుండడం అభినందనీయమన్నారు. పలు సామాజిక అంశాల మీద వారిని చైతన్య పరచాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కత్తి కోటిరెడ్డి, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, శ్రీధర్, హనుమంతరావు, పాండునాయక్, జానయ్య, శ్రీరామ్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పార్టీ టీఆర్ఎస్

మండల అధ్యక్షుడు కర్ణ బ్రహ్మారెడ్డి

నాగార్జునసాగర్: టీఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని టీఆర్ఎస్ పెద్దవూర మండల పార్టీ అధ్యక్షుడు కర్ణ బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన సాగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదల అభివృద్ధికి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. 2019 ఎన్నికల్లో కూడా టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వల్లపు రెడ్డి, సుధీర్‌కుమార్, శేఖరాచారి, లక్ష్మణ్‌నాయక్, మసీదు రాము, హనుమంతు, మధు, సునందారెడ్డి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

వేగంగా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

తిరమలగిరి(సాగర్): రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవటంతో అధికారులు శనివారం సెలవు రోజు అయినా స్థానిక రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖాస్రా పహాణీ ప్రకారం ప్రస్తుత పహాణీల్లో భూమి విషయంలో విస్తీర్ణంలో ఉన్న తేడాను గుర్తించేందుకు రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ పాండు నాయక్ తెలిపారు. పట్టాదారు మరణించినా పహాణీల్లో వారి పేరే ఉన్నట్లైతే వారసుల అంగీకారంతో పౌతీ పట్టాలని అందించేందుకు నోటీసులు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి చెందిన వివిధ రకాల ప్రభుత్వ భూముల వివరాలను గుర్తించి రికార్డులలో నమోదు చేస్తున్నట్లు భూమి విస్తీర్ణ గణాంకాలలో తేడాలను సరి చేసేందుకు ఈ ప్రక్షాళన ఉపయోగపడుతుందని అన్నారు. నిర్ణీత సమయంలో రికార్డులను సరిచేసేందుకు కార్యాలయంలో వీఆర్‌వోలు నజీర్, పాండు, రమేష్, విజయ, వెంకట్‌రెడ్డి, రమేష్ తదితరులు పనులు నిర్వర్తించారు.


తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

జిల్లా గవర్నర్ కాపా మురళి

నిడమనూరు: సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే లయన్స్ క్లబ్ ముఖ్య లక్ష్యమని క్లబ్ జిల్లా గవర్నర్ మురళికృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని శాఖాపురంలోని సాయి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలన్నారు. అధ్యక్షుడిగా శింగిరికొండ కిషన్, ప్రధాన కార్యదర్శిగా ముంగి శివమారయ్య, కోశాధికారిగా ఉన్నం శ్రీనివాస్ రావు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో వీజీడీలు నేతి రఘుపతి, దారా కృష్ణయ్య, ఆర్సీలు చేకూరి హనుమంతరావు, శివశంకర్, జడ్సీ పుట్టా వెంకన్న, తహసీల్దార్ మండడి నాగార్జున్‌రెడ్డి, డీసీలు పాంపాటి శ్రీనివాసులు, చీదిరయ్య, సత్యం, కొండా శ్రీనివాస్‌రెడ్డి, చింతరెడ్డి సైదిరెడ్డి, నేతాల వెంకటేశ్వర్లు, తిరపతయ్యచారి, అశోక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

కృష్ణాష్టమి వేడుకల కరపత్రం విడుదల


కరపత్రాలను విడుదల చేస్తున్న యాదవ సంఘం నాయకులు

హాలియా: మండల కేంద్రంలోని రామాలయంలో రేపు నిర్వహించే కృష్ణాష్టమి వేడుకల కరపత్రాన్ని శనివారం సాయిమందిరంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘ నాయకులు మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా హాలియాలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం నిర్వహించే వేడుకల కార్యక్రమంలో వేల్‌జెబీ షో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి నగదుబహుమతులు, షీల్డులను అందజేయనున్నట్లు తెలిపారు. కృష్ణాష్టమి వేడుకలకు మండలంలోని చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చింతల వెంకటేశ్వర్లు, గౌని రాజారమేష్‌యాదవ్, బూడిద గోవింద్, కూరాకుల పెద్దిరాజు, కాశయ్య, పున్నయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీనివాస్, సైదులు, తిరుపతయ్య, రామయ్య, బొర్రయ్య, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్, నారాయణ, నవీన్, శివ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

మిర్యాలగూడ రూరల్: మండలంలోని రాయినిపాలెం గ్రామపంచాయతీ జాలుబాయి తండాలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠను శనివారం ఘనంగా నిర్వహించారు. తండాలో ప్రజలు కార్యక్రమానికి విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 ఆలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999


జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: ఫిదా

వాహనాలు ఢీకొనడంతో...

- ధ్వంసమవుతున్న విద్యుత్ స్తంభాలు
- అంధకారంలో వీధులు
- పట్టించుకోని అధికారులు

ధ్వంసమైన విద్యుత్ స్తంభాలు, వెలగని బటర్ ప్లై లైట్లు

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని రహదారుల గుండా ఉన్న విద్యుత్ స్తంభాలను వాహనాల ఢీకొనడంతో ధ్వంసమైతున్నాయి. దీంతో ప్రధాన వీధులన్నీ అంధకారవు తున్నాయి. ఐదేళ్ల క్రితం గ్రామపంచాయతీ నిధుల రూ. 13 లక్షల వ్యయంతో బటర్‌ప్లై లైట్లను ఏర్పాటు చేశారు. రహదారుల గుండా వెళ్లే పెద్ద వాహనాలు అదుపు తప్పి విద్యుత్ స్తంభాలను ఢీకొనడంతో పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. పట్టణ రహదారుల్లో ధ్వంసమైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయలేదు. ధ్వంసానికి గురైన స్తంభాలను గ్రామ పంచాయతీకి తరలిస్తున్నారు. కానీ వాటికి మరమ్మతులు చేయడంలేదు. గ్రామపంచాయతీకి లక్షల కొద్ది నిధులు ఉన్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన కొండమల్లేపల్లి మండల కేంద్రంను అధికారులు, పాలకవర్గం పట్టించుకోని సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

లైట్లకు మరమ్మతులు చేపట్టాలి



రూ. లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన బటర్‌ప్లై లైట్లు మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో రాత్రి వేళలో వీధులు అంధకారంలోకి ఉంటున్నాయి. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

- బావుండ్ల దుర్గయ్య, కొండమల్లేపల్లి

ఇంటర్వ్యూ



అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేస్తే

కఠిన చర్యలు

● వీరబాబు, ఈవో

ఆంధ్రజ్యోతి: అనుమతులులేకుండా నిర్మాణం చేపడుతున్న వెంచర్లపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఈవో: మండల కేంద్రంలో అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే నోటీసులు జారీ చేసి కేసులు నమోదు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామపంచాయతీలో పారిశుధ్య సమస్య పరిష్కారానికి తీసుకునే చర్యలు ఏమిటి?

ఈవో: గ్రామపంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

ఆంధ్రజ్యోతి: వర్షాకాలం సీజన్‌లో దోమలు, పందుల బెడదను అరికడుతున్నారా?

ఈవో: వర్షాకాలం వ్యాధుల సీజన్ కావడంతో వీధుల్లో మందులు చల్లిస్తున్నాం. పందులను మండల కేంద్రానికి దూరంగా ఉంచాలని యాజమానులకు నోటీసులు జారీ చేస్తున్నాం. చర్యలు చేపడుతాం.

- కొండమల్లేపల్లి

జాతీయ పతాకాల ప్రదర్శన

డిండి: సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి కళ్యాణ్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కందుకూర్ గ్రామంలో జాతీయ పతాకాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారికంగా విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించని యెడల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల పైన జాతీయ పతకాలు ఎగురవేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చెన్నయ్య, ప్రసాద్, చెన్నకేశవులు, తిరుపతయ్య, శ్రీను, కొండల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ రంగనాథన్ జయంతి



రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

దేవరకొండ: గ్రంథాలయ ఉద్యమ పితామహుడు పద్మశ్రీ ఎస్ఆర్ రంగనాదన్ 125వ జయంతి వేడుకలను శనివారం దేవరకొండశాఖ గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పోలిశెట్టి భిక్షపతి, పగిడిమర్రి రఘురాములు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి ఎస్ఆర్ రంగనాదన్ సేవలు మరువలేనివని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో తెస్కా అధ్యక్షుడు పర్వా వాసుదేవరావు, గ్రంథాలయ కమిటీ కార్యదర్శి శిరందాసు కృష్ణయ్య, గోవింద కొండయ్య, ఆప్కో సత్తయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

ఆడపిల్లలను కాపాడుకోవాలి: ఎస్ఐ

హాలియా: ఆడపిల్లలను కాపాడుకునే దిశగా గ్రామీణ వైద్యులు ప్రజల్లో చైతన్యం తేవాలని హాలియా ఎస్ఐ సతీష్ అన్నారు. సుశృత గ్రామీణ వైద్యుల సంఘం పదో వార్షికోత్సవం సందర్భంగా హాలియాలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తుండడం అభినందనీయమన్నారు. పలు సామాజిక అంశాల మీద వారిని చైతన్య పరచాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కత్తి కోటిరెడ్డి, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, శ్రీధర్, హనుమంతరావు, పాండునాయక్, జానయ్య, శ్రీరామ్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

దేవరకొండ టౌన్: ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజాభవన్ లో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు వలమల్ల ఆంజనేయులు ఆవిష్కరించి మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12వ తేదిన ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి అర్జున్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.కొండల్, సోహెల్, శ్రీశైలం, లోకేష్, వంశీ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: దేశంలో బ్రిటీష్ పాలకులు, సామ్రాజ్య వాదులను తరిమికొట్టడంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కీలకపాత్ర వహించదని ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలోను శాస్త్రీయ విద్యావిధానం ఆచరణలో ఉండాలని పేర్కొన్నారు. పాలకులు కార్పొరేట్ చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ముదిగొండ రాజేష్, కుశలయ్య, ఆంజనేయులు, రవి, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.



దేవరకొండలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ

మిర్యాలగూడ రూరల్: మండలంలోని రాయినిపాలెం గ్రామపంచాయతీ జాలుబాయి తండాలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠను శనివారం ఘనంగా నిర్వహించారు. తండాలో ప్రజలు కార్యక్రమానికి విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ముగిసిన అంకాలమ్మ ఉత్సవాలు



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

చందంపేట: మండలంలోని చిత్రియాల గ్రామంలో నాలుగు రోజులుగా జరుగుతున్న అంకాలమ్మ జాతర ఉత్సవాలు ముగిశాయి. చివరిరోజైన శనివారం అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో ఆలయ పూజారి విగ్రహంతో ఆనందతాండవం చేశారు. శనివారం మధ్యాహ్నం స్వామివారి విగ్రహాన్ని ఆలయ ప్రవేశం చేయించిన అనంతరం గ్రామస్థులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. జాతర సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిరు వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేయగా, కొనుగోలు చేసేందుకు జాతరకు తరలివచ్చిన భక్తులు ఆసక్తి చూపించారు.



అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - పిదా
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 6 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు డిండి మండలంలో శనివారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

సమాచారం

నేడు బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

మాడ్గులపల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు, మండలంలోని బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి'

రామగిరి: దేశ జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా బీసీల్లో మాత్రం చైతన్యం రావటం లేదన్నారు. దీనికి కారణం పాలకులేనని ఆరోపించారు. అదేవిధంగా బీసీ ఉద్యోగులకు శాపంగా ఉన్న క్రిమీలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. క్రిమీలేయర్ విధానం వల్ల బీసీ ఉద్యోగులు ఉన్నత స్థాయికి చేరుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ విధానాన్ని ఎత్తివేయాలని, లేనిచో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శేరి రవీందర్, బచ్చల శివ, శ్రీనివాస్, వెలిజాల వెంకన్న, కత్తుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న జడ్పీటీసీ

పేద యువతుల వివాహానికి ఆర్థిక సాయం

తిప్పర్తి: మండలంలోని పెద్దసూరారం గ్రామానికి చెందిన పేద యువతులు పందిరి మీన, గుండె వెంకన్న కూతురుకు వివాహానికి శనివారం జడ్పీటీసీ తండు సైదులుగౌడ్ రూ.5 వేల చొప్పున ఆర్థికసహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తనకిచ్చే గౌరవ వేతనాన్ని పేద కుటుంబాలకు చెందిన యువతుల వివాహాల్లో పుస్తె, మెట్టెల కోసం జడ్పీటీసీ కానుకగా అందిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం కూడా కల్యాణలక్ష్మి పథకం కింద రూ.70వేలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెండెం అరుణ, ఎంపీటీసీ లక్ష్మణ్‌రావు, లింగయ్య, సాగర్, శేఖర్, భిక్షం, వెంకన్న, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్‌ను కొనసాగించాలి

దామరచర్ల: మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహ వార్డెన్‌ను కొనసాగించాలని కోరుతూ శనివారం నార్కట్‌పల్లి - అద్దంకి రహదారిపై విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వసతిగృహానికి పూర్తిస్థాయి వార్డెన్ లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.

ముశంపల్లి ఎంపీటీసీపై అనర్హత వేటు

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలం ముశంపల్లి ఎంపీటీసీ రేక నాగయ్యపై అధికారులు పదవికి అనర్హత వేటు వేశారు. జడ్పీ సీఈవో హనుమానాయక్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఎంపీటీసీ రేక నాగయ్య ముగ్గురు సంతానం కలిగిఉండటంతో ఈ విషయం తెలిసి విచారణ అనంతరం పదవినుంచి తొలగింపునకు ఆదేశాలు జారీ చేశారు.

అండర్‌పాస్ నిర్మాణానికి మోక్షమెప్పుడో..

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

అసంపూర్తిగా నిర్మాణం వదిలి వేసిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి



మాడ్గులపల్లి: అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అద్దంకి - నార్కట్‌పల్లి రహదారిపై నిర్వహించనున్న అండర్‌పాస్ నిర్మాణ పనులు ఆరేళ్లగా ముందుకు సాగటం లేదు. రహదారిని నాలుగు లైన్లుగా నిర్మిస్తే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు తొలగుతాయనుకున్న మండల ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, ఫ్లైఓవర్ పనులు ముందు కు సాగటం లేదని మండ ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను రాంకీ సంస్థ నిర్వాహ కులు అట్టహాసంగా ప్రారంభించారు. కాంట్రాక్టర్లు, అధికారుల అనివార్య కారణాల వల్ల ఆ బ్రిడ్జి పనులను ఈ సంస్థ వారు నామ్ ఎక్స్‌ప్రెస్ హైవేస్ అనే సంస్థకు అప్పగించారు. ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా సుమారు 1000 మీటర్ల పొడవు నిర్మాణం జరగాలి. కానీ అధికారులు ఇప్పటి వరకు కనీసం సర్వీస్ రోడ్డు పనులు కూడా ప్రారంభించక పోవటంతో బ్రిడ్జి పనులు అసంపూర్తిగా వదిలి వేశారు. దీంతో వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు త ప్పటం లేదు. మండల కేంద్రమైనప్పటికీ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు ముందుకు సాగటంలేదు. బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా వదిలి వేయటంతో ప్రయాణికులకు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణ సమీపంలోనే మండల కేంద్రానికి చెందిన కొంతమంది రైతులు కూరగాయలను రోడ్డు మీదనే క్రయవిక్రయాలను చేస్తున్నారు. దీని మూలంగా రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

ఇప్పటికీ అందని పరిహారం..

సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా భూమిని కోల్పోయిన నిర్వాసిత రైతులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం అందించలేదు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఉంది. గతంలో భూములు కోల్పోయిన రైతులు నల్లగొండ ఆర్డీవోను కలిసి 2013 భూసేకరణ చట్టం ప్రకారం గజానికి రూ.5 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. కాని ఇప్పటి వ రకు బాధితులకు నష్టపరిహారం ఇవ్వలేదు. దీంతో నిర్మాణ పనులు ముందుకు సాగటంలేదు.

ఫ్లైఓవర్ నిర్మాణ పనులు

వెంటనే చేపట్టాలి

● పుల్లెంల సైదులు, సర్పంచ్



ఫ్లైఓవర్ బ్రిడ్జి ఇరువైపులా భూములను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. కాంట్రాక్టర్లు, అధికారులు చొరవతీసుకుని బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. ఇప్పటికైనా అధికారులు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యం

నల్లగొండ కల్చరల్: సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి సాధించడమే టీ-మాస్ ఫోరం లక్ష్యమని విశ్రాంతి ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, బీసీ సంఘం నాయకుడు వైద్యం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక జయశంకర్ విగ్రహం వద్ద జిల్లా టీ-మాస్ ఫోరం ఆవిర్భావ సభ కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన నిరుద్యోగుల్లో నిరాశే మిగిలిందని అన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్వీర్యంగా మారిందని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, అన్నదాతల ఆత్మహత్యలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీసీ సంఘం కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, నాయకులు వెంకటనర్సయ్య, అబ్రహన్, దుడుకు లక్ష్మీనారాయణ, వేముల ఎల్లయ్య, గోలి సైదులు, నారి అయిలయ్య, లెల్లెల బాలకృష్ణ, బండా శ్రీశైలం, గంజి మురళీధర్, ఎండి. సలీం, నాగార్జున, ప్రభావతి, మహేశ్, శ్రీనివాస్, శంకర్, నర్సింహ, మోహన్ పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

బీజేపీ ఇంటలెక్చువల్స్ సెల్ కన్వీనర్‌గా సైదులు

రామగిరి: బీజేపీ ఇంటలెక్చువల్స్ సెల్ పట్టణ కన్వీనర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన మిడిసనమెట్ల సైదులును నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అ ధ్యక్షుడు నరసింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర, జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఆయన సూచించారు.

దర్వేశిపురంలో శ్రావణ బోనాలు

కనగల్: మండలంలోని దర్వేశిపురం గ్రామంలో శనివారం శ్రావణ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా గ్రామ బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. అనంతరం గ్రామ దేవతలకు నైవేద్యాలను సమర్పించారు. పాడి పంటలను ప్రసాదించి గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఆదివారం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉపసర్పంచ్ జినుకంట్ల సునీతాఅంజయ్య తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జినుకుంట్ల నగేష్, నాయకులు సోమయ్య, లింగస్వామి, జయశంకర్, ఆంజనేయులు, నర్సింహ పాల్గొన్నారు.



దర్వేశిపురంలో బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ సాధారణం...

మండలంలోని దర్వేశిపురం గ్రామ స్టేజి వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయానికి శనివారం సాధారణ భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయంలో కుంకుమ, అభిషేక పూజలు నిర్వహించారు. కొంత మంది బోనాలతో తరలివచ్చి ఇష్టదైవానికి నైవేద్యం సమర్పించారు. శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. పుట్ట వద్ద పాలు పోసి నాగపడిగలకు మొక్కుకుని ముడుపులు కట్టారు.

టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

మిర్యాలగూడ టౌన్ : సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత వార్డెన్లను నియమించాలని కోరుతూ టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్ మాట్లాడుతూ కొందరు వార్డెన్లు ప్రభుత్వ ఆశయాన్ని అమలు పరచకుండా వక్రబుద్ధికి పాల్పడుతూ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. హాస్టళ్లకు ఇన్‌చార్జిలను నియమించారని, వాళ్లు రెండు, మూడు హాస్టళ్లను, విద్యార్థులను పర్యవేక్షించడంలో విఫలం చెందుతున్నారన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రభుత్వానికి మచ్చవచ్చే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటర్వ్యూ



దోమల నివారణకు చర్యలు

సత్యబాబు, మునిసిపల్ కమిషనర్

ఆంధ్రజ్యోతి: పట్టణంలో దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: పట్టణంలో దోమల సమస్య దృష్టికి వచ్చింది. త్వరలోనే పట్టణంలోని సమస్య ఉన్న వివిధ ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహించి దోమలను నివారిస్తాం.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో కోతులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు?

కమిషనర్: సమస్య మా దృష్టికి రాలేదు. పాలకవర్గం నిర్ణయం మేరకు కోతులను పట్టుకోవడానికి తగు చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: రోడ్ల వెంట వ్యర్థాల పడవేతపై చర్యలేమిటి.?

కమిషనర్: ప్రధాన రోడ్ల వెంట కోళ్లు, పాత గృహాల వ్యర్థాలను వేస్తున్నట్లుగా గుర్తించాం. పట్టణ ప్రజలు వ్యర్థాలను, చెత్తను మునిసిపల్ వాహనాల్లో మాత్రమే వేయాలి. రోడ్ల వెంట వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

● మిర్యాలగూడ టౌన్

కోతుల బెడద నుంచి రక్షించండి

- **కిష్కింధకాండగా పట్టణం**
- **పట్టించుకోని అధికారులు**

మిర్యాలగూడ టౌన్: పట్టణంలో కొద్దిరోజులుగా కోతుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అడవుల్లో సంచరించాల్సిన వానరాలు అక్కడ ఆహారం దొరక్కపోవడంతో పట్టణ ప్రాంతాల్లోని ఆవాసాల మధ్య సంచరిస్తున్నాయి. పగటి, రాత్రివేళల్లో నివాసల్లోకి చొరబడుతూ పట్టణ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. పట్టణంలోని పలు అపార్ట్‌మెంట్లలోకి దూరి ఇళ్లలోని ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తూ ప్రజలకు విసుగుపట్టిస్తున్నాయి. కొన్ని చోట్ల జనాలపై దాడులకు చేస్తున్నాయి. పండ్లు, కూరగాయాల చెట్లు ఉన్న ఇళ్లలో తెంపుకొని తినడంతో పాటు మొక్కలు పీకి వేస్తున్నాయి. జనాలు కోతులను నిలువరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా పురపాలక సంఘం వారు మాత్రం కోతుల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. పట్టణంలోని బంగారుగడ్డ, సీతారాంపురం, చైతన్య నగర్, అశోక్‌నగర్, రెడ్డి కాలనీ, శాంతినగర్‌లలో ఈ కోతుల బెడద అధికంగా ఉంది. కోతుల నియంత్రణకు పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకొని పట్టణంలోని కోతులను ఏరివేయాలని కోరుతున్నారు.



కృష్ణాకాలనీలోని ఓ అపార్టుమెంట్‌లోకి చొరబడ్డ కోతులు



మునిసిపల్ కార్యాలయం పక్కనున్న అపార్ట్‌మెంట్‌లో కోతులు

నివారణ చర్యలు చేపట్టాలి



ఇటీవల కాలంలో కోతుల బెడద అధికంగా ఉంది. ఇళ్లలోకి జొరబడి ఆహార పదార్థాలు, దుస్తులను ఎత్తుకెళ్తున్నాయి. కోతుల బెడదతో తలుపులు మూసుకోవాల్సిన పరిస్థితి కలుగుతోంది. మునిసిపల్ అధికారులు కోతుల నివారణకు చర్యలు తీసుకుని పట్టణ ప్రజల ఇబ్బందులు తొలిగించాలి.

-దండ పిచ్చిరెడ్డి

పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మిర్యాలగూడ రూరల్: పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలోని లావుడి తండాలో నూతనంగా నిర్మించనున్న డబుల్ బెడ్‌రూం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినే డబుల్ బెడ్‌రూం ఇళ్లకు అర్హులైన వారికి అందేలా అందరూ సహకరించాలన్నారు. గ్రామీణ స్థాయిలో పేదల ఆశలను సాకారం చేసేందుకు ప్రభుత్వం విడతల వారీగా డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణాలతో పాటు పలు పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సజ్జల శశికళశ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ మట్టపల్లి నాగలక్ష్మీసైదయ్యయాదవ్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వార్డెన్‌ను కొనసాగించాలని విద్యార్థుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులు

దామరచర్ల : మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహ వార్డెన్‌ను కొనసాగించాలని కోరుతూ శనివారం నార్కట్‌పల్లి - అద్దంకి రహదారిపై విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వసతిగృహానికి పూర్తిస్థాయి వార్డెన్ లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు తక్షణమే స్పందించి పాత వార్డెన్ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విజ్ఞానంతోనే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు

వ్యక్తిత్వ వికాస నిపుణుడు పీఎస్ఎన్ మూర్తి

మిర్యాలగూడ : విద్యార్థులు విజ్ఞానాన్ని సంపాదించుకుంటే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, వ్యక్తిత్వ వికాస నిపుణుడు స్వచ్ఛంద విశ్రాంత ఇండియన్ డిఫెన్స్ ఎకౌంట్స్ సర్వీసెస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి అన్నారు. పట్టణంలోని మినా ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో శనివారం నిర్వహించిన ఎడ్యుకేషనల్ సెమినార్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, ఆంగ్లమాధ్యమం, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో యువత అధికశాతముందని, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారితే వారి ఉజ్వల భవిష్యత్ నాశనం కావడంతో పాటు దేశంపై ప్రభావం పడుతుందన్నారు. సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను ఎప్పటికప్పుడూ తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండీ మహిమూద్‌అలీ, డైరెక్టర్ షెహ్లాబూతల్, ప్రిన్సిపాల్ డాక్టర్ మాల్యాద్రి, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న పీఎస్ఎన్

వన్‌టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. డిండి సీఐగా పని చేస్తూ బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్‌రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, చోరీల నివారణ, నియంత్రించేందుకు కృషి చేస్తానన్నారు.

'ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం'

మిర్యాలగూడ అర్బన్: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్ అన్నారు. శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను స్వయం ఉపాధి రంగాల్లో ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నతరహా, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక నిధు లు కేటాయించాలని కోరారు. సమావేశంలో సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ ఎండి. అం జద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్, ఎర్రబెల్లి నాగేశ్వరరావు, బాబునాయక్, అశోక్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవినాయక్

నాటిన మొక్కలు సంరక్షించాలి: సీఐ



మొక్కలు నాటుతున్న దృశ్యం

మిర్యాలగూడ అర్బన్: పట్టణ ప్రజలు హరితహారం విస్తృతంగా చేపట్టి విరివిగా మొక్కలు నాటి వాటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని టూటౌన్ సీఐ సాయిఈశ్వర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని 35వ వార్డు, గాయత్రి టౌన్‌షిప్‌లో శనివారం నిర్వహించిన హరితహారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం తగ్గడంతో వాతావరణ కాలుష్యం అవుతోందన్నారు. కాలనీల్లో నాటి ప్రతి మొక్కను దత్తగా స్వీకరించి సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సర్దార్‌నాయక్, ఏఎస్ఐ పెద్దులు, కౌన్సిలర్లు ఎండి. మాజిద్, ఆంజనేయరాజు, నాయకులు వెన్‌రెడ్డి మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ మహిళావిభాగం జిల్లా అధ్యక్షురాలు షహనాజ్‌బేగం, నామిరెడ్డి విజయేందర్‌రెడ్డి, శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి, బిక్కి నరేందర్‌బాబు, బండ కరుణాకర్‌రెడ్డి, జరీనా, షాహిదా, కోదాటి రమణ, రెహ్మాన్, సాజిద్, మీరా, శ్రీరాములు, కిరణ్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.50, వంకాయ 30, పచ్చిమిర్చి 60, బెండ 32, దొండ 20, దోసకాయ24, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ26, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	నక్షత్రం
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్

రాష్ట్రంలో ఎంబీసీలకు పెద్దపీట

ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ తాడూరి శ్రీనివాస్

నల్లగొండటౌన్: దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంబీసీలకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం రజకుల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్‌తో ఆధునిక పరికరాలు, రుణాలు పొందడానికి శనివారం రజక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టౌన్‌హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభు త్వం రాజకీయాలకతీతంగా ఎంబీసీల అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వారికి ఆధునిక పరికరాలను అందిస్తోందన్నారు. బీసీ కులాలు ఏ రకంగా అభివృద్ధి చెందుతాయంటే ఆ రకంగా అభివృద్ధి చేసుకునేందుకు వీలు కల్పిస్తూ ఆయా కులాల వారికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా కుల వృత్తుల అభివృద్ధి బాధ్యతలను ఎంబీసీ సంస్థకు అప్పజెప్పుతున్నట్లు తెలిపారు. రూ.250 కోట్ల చొప్పున రజకులు, నాయీ బ్రాహ్మణుల కులాలకు కేటాయించి ఆయా కులవృత్తులకు పునరుజ్జీవం కల్పించిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కుల వృత్తుల సంక్షేమం కోసం ఎంతో కృషి జరుగుతోందన్నారు. ముఖ్యంగా బడుగు, బలహీనుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే సీఎం కేసీఆర్ సంకల్పంతో రజకుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రూ.250 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందులో మోడ్రన్ మెకనైజ్డ్ లాండ్రీలు, ఆధునిక పరికరాలు, ల్యాండ్రీ యూనిట్లు, మోడర్న్ డ్రైక్లీనింగ్ షాపులు కేటాయించినట్లు తెలిపారు. అంతకు ముందు ఎంబీసీ చైర్మన్‌ను స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో పలువురు నేతలు కలుసుకుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘాల రాష్ట్ర సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొండూరు సత్యనారాయణ, నాయకులు నలపరాజు సైదులు, లక్ష్మీనారాయణ, చిక్కుళ్ళ రాములు, చిలకరాజు చెన్నయ్య, పగిళ్ల సైదులు, లకడాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


టౌన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్


శ్రీనివాస్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

శాంతి ర్యాలీని విజయవంతం చేయాలి

నల్లగొండ టౌన్: దేశంలో శాంతి సౌభ్రాతృత్వాన్ని ఆకాంక్షిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీలో మాలమాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాలమాదిగల సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడి శాంతికుమార్ కోరారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని లౌకిక రాజ్యాంగంగా రూపొందించి భిన్నసంస్కృతులు, విభిన్న జాతులు, మతాలకతీతంగా దేశంలో జీవించే విధంగా చేశారని అన్నారు. జమాతే ఉల్మా హింద్ చేపట్టే శాంతి ర్యాలీకి ప్రతి ఒక్కరూ హాజరై సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర క న్వీనర్, మాదిగ యూత్ జేఏసీ జిల్లా కన్వీనర్ మేడి రాజు, ముస్లిం జేఏసీ జిల్లా కన్వీనర్ షేక్ ఆసిఫ్, మాదిగ యూత్ జే ఏసీ జిల్లా కార్యదర్శి దున్న కొండల్, నరసింహ, మహమూద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శాంతికుమార్

నేడు పట్టణంలో శాంతి ర్యాలీ

నల్లగొండ విద్య: జమాతే ఉలేమా హింద్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఏర్పుల శ్రవణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న అన్ని కులాలు మతాలవారి సుఖశాంతుల కోసమే శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నవదీప్, కోటేష్, రమేష్, శ్రీకాంత్, వెంకటేష్, రవీందర్ పాల్గొన్నారు.

15న శ్రీకృష్ణ జయంతి వేడుకలు

గొల్లగూడ: నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలోని శ్రీ శ్రీకృష్ణ దేవాలయ తృతీ య బ్రహ్మోత్సవం ఈ నెల 15వ తేదీన నిర్వహించను న్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు జరుగుతాయి. ఉదయం 11.30 గంటలకు స్వామి వారి కల్యాణం, సాయంత్రం 6.15 గంటలకు ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఆస్పత్రి పనుల జాప్యంపై ఆగ్రహం

నిర్మాణ పనులపై అసంతృప్తి

ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

నల్లగొండ అర్బన్: జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో జరుగుతున్న పలు నిర్మాణ పనుల తీరుపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో నూతనంగా నిర్మిస్తున్న ఎంసీహెచ్ భవన నిర్మాణ పనులు, ఐసీయూ, ఆస్పత్రి అదనపు పడకల నిర్మాణ పనులు పరిశీలించి కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంసీహెచ్ నిర్మాణ పనులు కొన్నేళ్లుగా జరుగుతున్నాయని, నిర్మాణ పనుల్లో ఎందుకింత ఆలస్యమవుతుందని ఆరా తీశారు. నేటికీ పూర్తి కాకపోవటంతో సంబంధిత కాంట్రాక్టర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంసీహెచ్ భవన ప్రారంభ సమయం సమీపిస్తున్నా ఇంకా ఎక్కడి పనులు అక్కడే ఉండటాన్ని గమనించి సత్వరమే పనులు పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఎంసీహెచ్ భవనం ఈ నెలలో ప్రారంభించి వైద్య సేవలు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఆస్పత్రిలో నూతనంగా సిబ్బంది నియామకాలు పారదర్శకంగా చేపట్టాలని ఆస్పత్రి అధికారులకు సూచించారు. నియామకాల్లో అవినీతికి పాల్పడినట్లు తన దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రిలో పార్కింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వాహనాలు అడ్డదిడ్డంగా ఎక్కడబడితే అక్కడ నిలపటాన్ని కలెక్టర్ గమనించి వాహనాల పార్కింగ్ నిర్దేశించిన ప్రాంతంలోనే నిలిపేట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని, అవసరమైతే కొత్తవారిని రిక్రూట్ చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరసింగరావు, డాక్టర్ రాజ్‌కుమార్, ఈఈ అజీజ్ పాల్గొన్నారు.


ఆస్పత్రిలో పనుల గురించి ఆరా తీస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

స్టేడియాల పరిశీలన

నల్లగొండ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని మేఖల అభినవ్ స్టేడియాన్ని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ శనివారం పరిశీలించారు. స్టేడియంలో కలియ తిరిగి జిమ్‌ను కూడా పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న పరికరాలతో పాటు క్రీడాకారులకు, యువతకు కావాల్సిన కొత్త పరికరాలను కూడా కొనుగోలు చేసి తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని డీఎస్‌డీవోను ఆదేశించారు. బాస్కెట్‌బాల్ మైదానంలో బోర్డును కొత్తగా ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఇండోర్ స్టేడియానికి వెళ్లి స్టేడియాన్ని పరిశీలించారు. స్టేడియం ముందు భాగాన్ని షాపింగ్ కాంప్లెక్స్ కోసం ప్రతిపాదనలు ఉండగా వాటిని కూడా పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకునే విధంగా ప్రణాళికలు తయారుచేయాలని ఆదేశించారు.

సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సరళ

నల్లగొండ అర్బన్: సీపీఎస్ విధానం రద్దయ్యే వరకు ఉపాధ్యాయుల ఉద్యమం ఆగదని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సరళ అన్నారు. సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు ఎం.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. సీపీఎస్ రద్దు కోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దశలవారీగా ఉద్యమాలు చేసి సీపీఎస్ రద్దు చేసే వరకూ పోరాడతామన్నారు. సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. శానిటరీ న్యాప్కిన్స్‌పై జీఎస్టీని మినహాయించాలని కోరుతూ ప్రధానమంత్రికి పాఠశాలల, కళాశాలల విద్యార్థినుల నుంచి లేఖలు పంపించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు ఎడ్ల సైదులు, బి.శ్రీనివాసాచారి, పి.వెంకటేశం, పద్మావతి, సిహెచ్.రామలింగయ్య, పి.తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.


మినీ లోకం



రాజకీయాల్లోకి వెళ్లకుండా ఇక్కడికి వచ్చారేంటి.. మిమ్మల్ని తీసుకోవడం కుదరదు!

మంచి మాట

శత్రువులోనైనా మంచి గుణాలు ఉంటే ప్రశంసించాలి


● చాణక్యుడు

సమాచారం

నేటి యాదవ వనమహోత్సవానికి

మంత్రి తలసాని రాక

నల్లగొండ కల్చరల్: జిల్లా కేంద్రంలోని గోకుల్ బీఈడీ కళాశాల ఆవరణలో ఆదివారం నిర్వహించే యాదవ వనమహోత్సవ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు పలువురు యాదవ సంఘం రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వన మహోత్సవానికి యాదవ బంధువులంతా తరలివచ్చి ఐక్యతను చాటాలని పేర్కొన్నారు. క్విజ్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సామూహిక వనభోజనం వంటి కార్యక్రమాలు ఉంటాయని, కావున యాదవులంతా తరలిరావాలని కోరారు.

ఉమ్మడి జిల్లా స్థాయి

బ్యాడ్మింటన్ పోటీలు నేడు

మిర్యాలగూడటౌన్: ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించినట్లు పట్టణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడలకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి సీనియర్ క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. విజేత జట్లకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచ రికార్డు కవి సమ్మేళనం

నల్లగొండ కల్చరల్: తెలంగాణ రైతు హార్వేస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రంలో వెయ్యి మంది కవులతో ప్రపంచ రికార్డు కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు కాచిడి గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మేళనంలో పాల్గొనే కవులు ఈనెల 25వ తేదీలోగా నమోదు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 9441993044, 95426208478 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



కళ్యాణ వైభోగమే

నేడు వేల సంఖ్యలో వివాహాలు... అశ్విని నక్షత్రం మంచి ఘడియలు

ముస్తాబైన మండపాలు.. పురోహితులు, మేళాలకు గిరాకీ

కళకళలాడిన వస్త్ర, బంగారు ఆభరణాల దుకాణాలు

(నల్లగొండ కల్చరల్, యాదాద్రి, సూర్యాపేట కలెక్టరేట్) శుభకర శ్రావణ మాసం... ఈ మాస మంతా శుభ ఘడియలు ఉండటంతో పెద్ద సంఖ్యలో వివాహలు నిశ్చయమ య్యాయి. ఈనెల 13న ఆదివారం ఒక్క రోజే భారీగా పెళ్లిళ్ల జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 18వేల వివా హాలు ఈ రోజున జరుగనున్నట్లు పండితుల అంచనా. భువనగిరి జిల్లాలో మూడు వేల వరకు, సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుమారు 350 వరకు వివాహాలు జరగనున్నాయి. ఈనెల 9, 11, 12వ తేదీల్లో కూడా మంచి మూహూర్తాలు ఉండటంతో వివా హాలు జరిగాయి. 13, 16, 17వ తేదీల్లో కూడా వివాహాలకు శుభ మూహూర్తాలు ఉన్నాయి. అయితే 13న ఆదివారం, అశ్విని నక్షత్రం కావడంతో అందరూ ఈ ముహూర్తానికే మొగ్గుచూపారు. మూడు నెలలుగా శుభ మూహూర్తాలకు అనుకూలమైన తిథులు లేవు. జూన్ 23న శ్రావణ మాసం ప్రారంభమైనప్పటికీ జూలై 26 నుంచి మాత్రమే పెళ్లిళ్లకు సుమూహూర్తాలు ఉన్నాయి. అయితే శ్రావణ పౌర్ణమి అనంతరం మూహూర్త బలాలు అధికంగా ఉండటంతో పెద్ద సంఖ్యలో వివాహాలు నిశ్చ యమయ్యాయి. దీంతో మండపాలు, ఆభరణాలు, దుస్తులు, ఫొటో, వీడియోగ్రాఫర్లు, పురోహితులు, మంగళవాయిద్యాలు, వంట వారికి విపరీతంగా డిమాండ్ పెరిగింది.



మండపాలకు గిరాకీ

ఒకే రోజు వేల సంఖ్యలో పెళ్లిళ్ల ఉండటంతో మండపాల యజమానులు గతంలో కంటే అధిక రెట్టింపు అద్దె డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 800 వరకు కల్యాణ మండపాలు ఉన్నాయి. అందులో నల్లగొండ జిల్లాకు చెందిన 50 కల్యాణ మండపాలు ఉన్నాయి. యాదాద్రి భువన గిరి జిల్లా కేంద్రంలో 25, సూర్యాపేట జిల్లా కేంద్రంలో 40 కల్యాణ మండపాలు ఉండగా, మిర్యాలగూడ, దేవరకొండ, కోదా డ, చౌటుప్పల్, నకిరేకల్, తుంగతుర్తి, మునుగోడు, చండూరు, మోత్కూరు, ఆలేరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, పోచంపల్లి, వలి గొండర తదితర ప్రాంతాల్లో 685 కల్యాణ మండపాలు ఉన్నాయి. ఈ మండపాలకు వాటి సామర్థ్యానికి తగినట్లు రూ.25వేల నుంచి రూ.75వేల వరకు అద్దె వసూలు చేస్తున్నారు. డిమాండ్ పెరగడంతో వాటి రేట్లు అధికమయ్యాయి. కల్యాణ వేదిక, అలం కరణకు పూల ధరలు రెట్టింపు అయ్యాయన్న ఉద్దేశంతో అలంక రణ చేసేవారు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు.

వాయిద్యాలు, పురోహితులకు డిమాండ్



వివాహం అనగానే సంప న్నుల నుంచి సామాన్యుల వరకు ఉన్న దాంట్లో ఆడంబ రంగా చేయించాలని ముచ్చట పడుతుంటారు. ఆర్థిక స్థోమత లేకున్నా, అప్పులు చేసి మరీ పోటీ పడుతున్నారు. శుభ లేఖ నుంచి కల్యాణ మండపాలు, అలంకరణ ఫొటోలు, వీడియోలు, పురోహితుల నుంచి డిమాండ్ ఉన్నా వాయిద్యాలు ముఖ్యమైనవి. పెళ్లి జరుగుతుందంటే మండ పాల్లో బాజభజంత్రీలు మోగాల్సిందే. కల్యాణతంతు మొత్తం మంగళవాయిద్యాల నడుమే జరుగుతుంది. బ్యాండ్‌మేళం వారికి డిమాండ్ పెరగడంతో రెండు మూడు కల్యాణాలు ఒప్పుకొని హాజరయ్యేలా సిబ్బందిని సమకూర్చుకున్నారు. అదే తీరులో చార్జీలు వసూలు చేస్తున్నారు. మామూలు రోజుల్లో అయితే రూ.5వేల వరకు ఉండేది. ప్రస్తుతం అది రెట్టింపు అయింది. ఇక పురోహితులకు మంచి డిమాండ్ ఉంది. వివాహంలో అసలు మట్టం భోజనాలు. రుచికరమైన భోజనాలు తయారు చేయా లంటే చేయి తిరిగిన వంట మనుషులు అవసరం. వివాహాలు ఎక్కువగా ఉండడంతో వారి కొరత కూడా ఏర్పడింది.

మంచి ఘడియలు కావడంతో




ఆదివారం మంచి ఘడియలు కావడంతో ఎక్కువ ముహూర్తాలు పెట్టాం. శుభకార్యా లకు అశ్విని నక్షత్రం చాలా అనుకూలం. అందుకోసం ఎక్కువ మంది ఈ ముహూర్తా న్నే ఎంచుకున్నారు. ఈనెల 17 తర్వాత ము హుర్తాలు లేవు. సెప్టెంబర్ 21 తర్వాత మంచి రోజులు ఉన్నాయి. ఆదివారం కావడం ఎక్కువ వివాహాలకు కారణం.

● మంత్రమూర్తి ఆదిత్యమూర్తి, పురోహితుడు, సూర్యాపేట

ఫొటోలు, వీడియోగ్రాఫర్లదే వాహ

కల్యాణతంతును చిత్రీకరించి ఈ జ్ఞాపకాలను పదిలపరిచే ఫొటో, వీడియో గ్రాఫర్లకు డిమాండ్ పెరిగింది. పెళ్లిళ్ల ఒకే రోజు ఎక్కువగా జరుగుతుండటంతో ఫొటో, వీడియో గ్రాఫర్ల సిబ్బం దిని సమకూర్చుకుని రెండు మూడు వివాహాలను చిత్రీకరించే దుకు ఒప్పుకున్నారు. గతంలో అయితే కేవలం ఫొటోలకే పరిమి తమయ్యే వివాహాల్లో ప్రస్తుతం వీడియోలు, డ్రోన్ కెమెరాలు వంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తున్నారు. అయితే ఫొటో, వీడియో గ్రాఫర్‌కు రూ.10వేలు చెల్లించే వారు. ప్రస్తుతం వాటికి డిమాండ్ ఉండటంతో రూ.20వేల వరకు చెల్లిస్తున్నారు.

బంగారం దుకాణాలు కళకళ



వివాహాల్లో ముఖ్యమైనవి బంగారు ఆభరణాలు. కల్యాణ సమయంలో ఒప్పుకున్న ప్రకా రంగా బంగారు ఆభరణాలను తప్పనిసరిగా పెళ్లి కూతురు మెడలో అలంకరించాల్సిందే. బంగారం ధర కొద్దిగా పెరిగినప్పటికీ స్థోమతకు తగినట్లుగా బంగారాన్ని కొనుగోలు చేసి ఆభరణాలు చేయించారు. దీంతో బంగారు ఆభరణాల దుకాణాలు వ్యాపారాలతో బిజీగా మారాయి. అదేవిధంగా వస్త్ర దుకాణాల్లో సందడి పెరిగింది. బంధుమిత్రులతో వచ్చి నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తుండ టంతో గిరాకీ పెరిగింది.

కిక్కిరిసిన జాతీయ రహదారులు

● వరుస సెలవులు, పెళ్లిళ్లతో వాహనాల రద్దీ

కేతేపల్లి, మాడ్గులపల్లి, యాదాద్రి, చౌటుప్పల్ రూరల్: నాలుగు రోజుల పాటు వరుస సెలవులు, వివాహాల నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జాతీయ రహదారులపై వాహనాల రద్దీ అధికమైంది. శనివారం నుంచి మంగళవారం వరకు వరు సగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెల వులు, పెళ్లిళ్ల ఉండటంతో హైదరాబాద్‌లో నివసించే ఆంధ్రా ప్రాంత ప్రజలు తమ స్వస్థలాలకు రోడ్డు మార్గాన పయనమ య్యారు. దీంతో శనివారం ఉదయం నుంచే 65వ నెంబరు జాతీయ రహదారిపై నల్లగొండ జిల్లా కొర్లపహాడ్ గ్రామ శివారు లోని జీఎమ్మార్ టోల్‌ప్లాజా వాహనాలతో రద్దీగా మారింది. రద్దీకి అనుగుణంగా టోల్‌ప్లాజాలోని 12కౌంటర్లలో 7కౌంటర్లను విజ యవాడ వైపు వెళ్లే వాహనాలకు కేటాయించారు. మిగిలిన ఐదు కౌంటర్ల నుంచి హైదరాబాద్ వైపు వాహనాలు వెళుతున్నాయి. హైదరాబాద్ వైపు వాహనాలు సైతం పెద్ద మొత్తంలోనే ఉండ టంతో టోల్‌ప్లాజా ఎక్కువ సమయం పడుతోంది. అద్దంకి-నార్క ట్‌పల్లి రహదారిపై సైతం రద్దీ ఎక్కువగా ఉంది. మాడ్గులపల్లి టోల్‌ప్లాజా వద్ద దారులు తక్కువగా ఉండటంతో వాహనదా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యాదాద్రి జిల్లా జాతీయ రహదారి హైదరాబాద్-భూపాలపట్నం(163)పై వాహ నాలు బారులు తీరాయి. జిల్లాలోని గూడూరు, చౌటుప్పల్ మండలం పంతంగి వద్దగల టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీకి తగినట్టుగా రుసుము వసూళ్లకు ఏర్పాట్లు లేకపోవడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో జాతీయ రహదా రిపై ట్రాఫిక్ స్తంభించింది. టోల్ రుసుము చెల్లింపు కోసం వాహ నాలు క్యూలో దాదాపు అరగంటపాటు నిరీక్షించాల్సివస్తోందని వాహనదారులు నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేశారు. పంతంగి వద్ద 15గేట్లకు 9గేట్లు విజయవాడ వైపు వెళ్లే వాహనా లను మళ్లించారు. సాధారణ రద్దీ కంటే 6వేల వాహనాలు అద నంగా వెళ్లినట్లు జీఎంఆర్ సిబ్బంది తెలిపారు.



ఎన్‌హెచ్-65పై పంతంగి టోల్ ప్లాజా వద్ద బారులుతీరిన వాహనాలు






ఎన్‌హెచ్-163పై గూడూరు, నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై మాడ్గులపల్లి టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్ర భాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు)
(115.94 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 375 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 468 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 468 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 778.10 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 636.5 అడుగులు
ఇన్‌ఫ్లో : 1800 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 2.10 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20.2 అడుగులుగా నమోదైంది.


చనిపోయినా.. జీవిద్దాం

మనిషి సృష్టించినవాడిని బ్రహ్మ అంటున్నాం..
చావును అమలు చేసే వాడిని యముడు అంటున్నాం..
మరి ఆ చావును వాయిదా వేయించే వాడిని ఏమనాలి..
బ్రహ్మ రాతను తిరగరాస్తున్న వారే అపరబ్రహ్మలు.

ఇదం శరీరం పరోపకార్థం : శంకరాచార్య
నా మరణం మరో జీవితానికి ప్రారంభం : టీఎస్.ఎలియట్

- ● అవయవదానంతో ఇతరులకు ఆయుష్షు
- ● జిల్లాలో 200 మంది అవయవదాతలు
- ● అవయవదానంపై అవగాహన కల్పిస్తున్న జీవన్‌ధాన్
- ● నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం

(నార్కట్‌పల్లి, కలెక్టరేట్-సూర్యాపేట)



ఆత్మకు చావులేదన్నది భగవంతుని ఉపదేశం.. అవయవానికి చావులేదంటుంది నేటి సైన్స్ సమాజం. మనం మరణించినా మన ఉనికి ఈ విశ్వంపై ఉంటూనే ఉంది. మనశ్వాస ఆగిపోయినా మరొకరికి ఊపిరవుతూనే ఉంటుంది. మనం కానరాని లోకాలకు వెళ్లినా మనకళ్లు ఈ లోకాన్ని చూస్తూనే ఉంటాయి. మన గుండె మరొకరికి హృదయస్పందన కలిగిస్తుంది. ఇదెలా అంటే ఒక్క అవయవదానంతో మాత్రమే. శివుని నేత్రాలనుంచి రుధిరధారలు కారుతుంటే తన కంటిని అమర్చిన భక్త కన్నప్ప పురాణచరిత్ర ఓ ఇతిహాసమే అయినా ఇందులోనూ అవయవదాన పరమార్థమే దాగి ఉంది. గజేంద్రుని శిరస్సుతో వినాయకుడు పునరుజ్జీవితుడైన ఘట్టంలోనూ అవయవదానమే కీలకమైంది. అంటే అవయవదాన ఆవశ్యకత ఇతిహాసాలనుంచే మొదలైంది. ఎన్నాళ్లు బతుకుతామో తెలియదు... కాలి బూడిదయ్యేకన్నా... అవయవదానంచేసి మరికొన్నేళ్లు బతికే అజరామరత్వాన్ని అందుకోండి.


అవయవాల కోసం..

శరీరంలో ఏదైనా అవయవం అనారోగ్యానికి గురై మార్పిడి చేయాల్సి వస్తే సంబంధిత పత్రాలతో జీవన్‌దాన్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ వ్యవస్థతోపాటు నిమ్స్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలోనూ నేరుగా సంప్రదించి పేరు నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా జీవన్‌దాన్‌కు అనుసంధానమైన ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ నమోదు చేసుకుంటారు. అవయవాలు అవసరమైన వారికి ఆయా ఆస్పత్రుల్లో ఆపరేషన్లు నిర్వహిస్తారు.

జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

అవయవదానం అనేది నేటిరోజుల్లో అత్యవసర పరిస్థితి. దేశంలో అనేక మంది వివిధ రోగాలతో అవయవాలు కోల్పోయి అవి పనిచేయక నానా ఇబ్బందులుపడుతున్నారు. అలాంటి వారికి ఏమందులు ప్రాణం పోయవు. అవయవదానంచేసే దాతలు మాత్రమే వారికి ప్రాణాలు పోయగలరు. అవయవదాన ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం జీవన్‌ధాన్ అనే కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. జీవన్‌ధాన్ ద్వారా ఎవరైనా ప్రమాదానికి గురై బ్రెయిన్‌డెడ్‌తో చనిపోతే వారి అవయవాలు సేకరించి మృత్యువుతో పోరాడే వారికి అమర్చి వారికి పునరుజ్జీవం ఇవ్వడం. అందుకోసం ప్రభుత్వం దాదాపు 29 ప్రైవేటు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో జీవన్‌ధాన్ విభాగాలు ఏర్పాటు చేసింది. సంస్థ ఆధ్వర్యంలో అవయవదానంపై ప్రజల్లో చైతన్యం తీసుకవస్తున్నారు. జీవన్‌దాన్ కోసం నిమ్స్‌లో నోడల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనికి డీఎంఈ చైర్మన్‌గా, నిమ్స్ డైరెక్టర్ కో చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గాంధీ, ఉస్మానియా ఆస్పతి వర్గాలకు కూడా ఇందులో భాగస్వామ్యం ఉంది. పలు అవయవాలకు సంబంధించి కమిటీలు ఉంటాయి.

ఏఏ అవయవాలు తీసుకుంటారు



లివర్, కిడ్నీ, పాన్‌క్రియా, గుండె, కార్నియా(కంటిలో పొర), బోన్‌మ్యారో, కార్డిలేజ్, చర్మం, కాండ్రోసెల్స్, ట్రాన్స్‌ప్లాంట్, అవయవాల అవసరాన్ని బట్టి దాతనుంచి సేకరిస్తారు.

తెలంగాణ ప్రముఖ కవి కాలోజీ నారాయణరావు వరంగల్ ఆస్పత్రికి తన దేహాన్ని అప్పగించారు.

ఎవరు చేయవచ్చు

అవయవాలు దానం చేయడానికి వయస్సుతో సంబంధం లేదు. అవయవాలతోపాటు దేహాన్ని కూడా మెడికల్ కళాశాలకు అప్పగిస్తారు. ఇటీవలే విరసం వ్యవస్థాపకుల్లో ఒకరైన చలసాని ప్రసాద్ తన దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించారు.

ఎవరి నుంచి సేకరిస్తారు

బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తినుంచి అవయవాలను సేకరిస్తారు. మొదడు నుంచి ఎలాంటి సహాయం శరీరానికి అందకుండా కేవలం వైద్యుల సహాయంతో మనిషి నిర్జీవంగా ఉన్న వ్యక్తినుంచి మాత్రమే అవయవాలు సేకరిస్తారు. కుటుంబీకుల అనుమతి తప్పనిసరి. సేకరించిన అవయవాలను నమోదు చేసుకున్న వారికి అమర్చుతారు.

ఉమ్మడి జిల్లాలో 216 మంది అవయవదాతలు


ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు 216 మంది అవయవదానం చేసేందుకు అంగీకారం తెలిపారు. వివిధ స్వచ్ఛందసంస్థల సహకారంతో వారు మరణానంతరం వారి అవయవాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపారు. ఇటీవల సూర్యాపేటలో స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గుండా వెంకటనర్సయ్య కుటుంబసభ్యులు అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఆయన వికలాంగుడు అయినప్పటికీ మరణానంతరం మరొకరికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఆయనతోపాటు భార్య శాంతి, తల్లి కౌసల్య, కుమారుడు ప్రవీణ్‌కుమార్, కోడలు సరితలను ఒప్పించి అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చారు. అంతేకాకుండా సూర్యాపేట జిల్లాలో అవయవదానం చేసేందుకు అంగీకారం తెలిపిన వారిలో ఇప్పటికి 12 మంది వ్యక్తులు మరణించగా వారి దేహాలను వైద్యకళాశాలకు అప్పగించారు. ఇటీవల 2014లో గాలి రామచంద్రయ్య, 2015లో అతని భార్య అనంతలక్ష్మితోపాటు, 2016లో కూన రాములు, జయమ్మ దేహాలను వైద్యకళాశాలకు అప్పగించారు.

పది మందికి జీవితం.....

మనం మరణించినా మరో పది మందికి ప్రాణదానం చేసే భాగ్యాన్ని ఆధునిక వైద్యశాస్త్రం కల్పిస్తోంది. ముఖ్యంగా విపత్కర పరిస్థితుల్లో ఉన్న వారికి మనంచేసే దేహదానం ఎంతోమందికి జీవితాన్ని ఇస్తుంది. మనం మరణించాక కూడా పదిమందికి ప్రాణదానం చేయడం అనేది సామాన్యమైన విషయం కాదు. మనిషి మరణించిన తర్వాత 3నుంచి 6 గంటల లోపు దేహాన్ని అప్పగిస్తే ముఖ్య భాగాలతో పది మందికి ప్రాణం పోసే అవకాశం ఉంది. ముఖ్యంగా గుండె, ఊపిరితిత్తులు, నేత్రాలు, మూత్రపిండాలు, కాలేయం ఇలా వివిధ అవయవాలు పది మందికి అమర్చి వారికి ప్రాణం పోస్తారు.

దేశంలోనే రాష్ట్రం ఆదర్శం

అవయవదానం విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది. ఎవర్కికైనా అవయవ మార్పిడి అవసరమైతే లక్షల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా డబ్బులు లేకుండా అవయవ మార్పిడి కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతో రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.



అవయవదానం గొప్పది



అన్నిదానాల్లో కన్నా అవయవదానం గొప్పది. మరణం తర్వాత కూడా చిరంజీవులుగా నిలిచిపోవాలంటే అవయవదానం ముఖ్యం. అవయవదానంతో మరణానంతరం మీకళ్లు ఇతరులకు చూపునిస్తాయి. మరెందరికో గుండె చప్పుడునిస్తుంది. మనిషి మరణించాక పునర్జన్మ ఉంటుందో లేదో తెలియదు కానీ అవయవదానంతో మరొకరికి ప్రాణం నిలబెట్టవచ్చు. అవయవదానంపై ఆసక్తి ఉన్న వారు సెల్:9948536069ను సంప్రదించాలి.

వి.వి.రామయ్య, శరీర అవయవదాన సంఘం అధ్యక్షుడు, సూర్యాపేట

నా కొడుకు బతికే ఉన్నాడనుకుంటున్నా



ఈ ప్రపంచంలో అన్ని దానాల కన్నా అవయవదానం మహా గొప్పది. మనం మరణించినా మరొకరి బతుకుకి ఉపయోగపడే అవయవదానంలో ఉన్న తృప్తి మరేదానంలో ఉండదు. ప్రమాదవశాత్తు నా కుమారుడు బొక్క సంతోశ్‌రెడ్డి మృతిచెందినా అతని కార్నియా దానం చేయడంవల్ల నా కొడుకు బతికే ఉన్నాడన్న ఆనందం నాలో ఇప్పటికీ ఉంది. ప్రతీ ఒక్కరు అవయవదానం చేయాలని వీలుదొరికిన ప్రతీ వేదికలో ప్రచారం చేస్తున్నానని భూపాల్‌రెడ్డి అన్నారు.

బొక్క భూపాల్‌రెడ్డి, సర్పంచ్ ఎం.ఎడవల్లి

మరొకరికి ఉపయోగపడాలని

జీవించి ఉన్నన్ని రోజులు వేరొకరికి సాయం చేశామో లేదో కానీ మరణానంతరం అయినా మరొకరికి ఉపయోగపడాలని అవయవదానం చేసేందుకు అంగీకారం తెలిపాం. నాతోపాటు మాకుటుంబ సభ్యులందరం అవయవదానం చేసేందుకు అంగీకరించాం. ప్రతివ్యక్తి మరొకరికి ఉపయోగపడేందుకు ప్రయత్నించాలి. 2006లో మాతండ్రి రామనర్సయ్య మరణిస్తే ఆయన నేత్రాలను దానంచేశాం. ఇప్పటికైనా ప్రతిఒక్కరు ఆలోచించి అవయవదానం ప్రాముఖ్యతను గుర్తించి అవయవదానం చేసేందుకు ముందుకు రావాలి.

గుండా వెంకటనర్సయ్య అవయవదాత, సూర్యాపేట

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


'హరిత మిత్ర' అవార్డుల ప్రకటన

హైదరాబాద్: తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తరపున అందజేసే హరిత మిత్ర అవార్డులను ప్రకటించారు. పచ్చదనం కోసం పాటుపడినందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రభుత్వ-ప్రైవేటు సంస్థల వారికి తెలంగాణ అటవీశాఖ ఈ అవార్డులను ప్రకటించింది. ఐదుగురికి రాష్ట్ర స్థాయి అవార్డులు ఇవ్వగా, 50 జిల్లా స్థాయి అవార్డులు ప్రకటించారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ఈ అవార్డులను అందించనున్నారు.

జిల్లాస్థాయిలో అవార్డులు అందుకోనున్న వారు వీరే..


జనరల్ కేటగిరిలో ఎంపీడీవో గోపాల కిషన్‌రావు (యాదాద్రి భువనగిరి జిల్లా), ప్రజాప్రతినిధుల విభాగంలో యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేట సర్పంచ్ కె.వెంకట్‌రెడ్డి, అటవీ విభాగం కేటగిరిలో నల్లగొండ జిల్లా డివిజనల్ అధికారి కె.సుదర్శన్‌రెడ్డి, యాదాద్రి జిల్లా డీఎఫ్‌వో శ్రీనివాస రావు ఎంపికయ్యారు. ప్రభుత్వ విభాగంలో సూర్యాపేట జిల్లా నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల అవార్డు దక్కనుంది.

కళావిహీనంగా పుష్కరఘాట్లు



ఉమ్మడి దామరచర్ల మండలం కృష్ణాపరివాహక ప్రాంతంలో అడవిదేవులపల్లిలో 1, ముదిమాణిక్యంలో 1, ఇర్కిగూడెంలో 1, కృష్ణా-మూసీ నదుల సంగమ ప్రాంతమైన వాడపల్లిలో ఎనిమిది ఘాట్లు, రోడ్లను సుమారు రూ.25కోట్ల వ్యయంతో భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించింది. కోట్లాది రూపాయలతో నిర్మించిన పుష్కర ఘాట్లు పలుచోట్ల నెర్రలు బారాయి. వాడపల్లిలోని లక్ష్మీనర్సింహస్వామి ఘాట్‌కు ఏర్పాటు చేసిన పైపులు దుండగులు ఎత్తుకెళ్లారు. మెట్లరేవు ఘాట్, పాత పోలీస్‌స్టేషన్ రోడ్డు ఘాట్, ముదిరాజ్‌ఘాట్, పాత సీసీరోడ్డు ఘాట్, అయ్యప్ప ఘాట్‌లు మట్టితో నిండి కళావిహీనంగా కనిపిస్తున్నాయి. అడవి దేవులపల్లి, ముదిమాణిక్యం పుష్కరఘాట్ వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది.

మాయమైన మరుగుదొడ్లు




వాడపల్లిలో పుష్కరస్నానానికి నిత్యం 6లక్షల మంది భక్తులు వస్తారనే అంచనాతో వారి సౌకర్యార్థం 11ఘాట్ల వద్ద పెద్దఎత్తున తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. నాసిరకం పనుల కారణంగా ఓ పక్క పుష్కరాలు జరుగుతుండగానే కొన్ని శిథిలమయ్యాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం చాలావరకు ఆనవాళ్లు లేకుండా పోయాయి. స్థానికులు మరుగుదొడ్లను కూల గొట్టి సిమెంట్ ఇటుకలు, పైకప్పు, డోర్లను ఎత్తుకెళ్లారు. మంచినీటి నల్లాలు, పైపులు చోరీకి గురయ్యాయి.

స్వాగత తోరణాలు వెలవెల




పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు స్వాగతం పలికేందుకు ఘాట్ల వద్ద దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు, స్వాగత తోరణాలు వెలవెలబోతున్నాయి. దామరచర్ల మండలం లక్ష్మీపురంఘాట్, ముదిరాజ్‌ఘాట్, అయ్యప్పఘాట్‌ల వద్ద బోర్డులు శిథిలావస్థకు చేరుకొన్నాయి. వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రజల సౌకర్యార్థం కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన పుష్కర పనులు యేడాదికే శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారుల తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకుని ఘాట్ల వద్ద నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కళ తప్పిన మట్టపల్లి క్షేత్రం



కృష్ణా పుష్కరాలతో భక్తులతో కళకళాడిన మట్టపల్లిక్షేత్రంలో పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, మంచినీటి ట్యాంకులు శిథిలావస్థకు చేరి అద్వానంగా మారింది. బలకట్టు నడుస్తున్నా.. భక్తుల తాకిడి పెద్దగా లేదు. ఈ క్షేత్రంలో ఉన్న మూడు ఘాట్లు బురదమయం గా మారాయి. వీఐపీ ఘాట్ నుంచి కల్యాణ మండపం వరకు స్వామివారి దర్శనం క్యూలైన్ తొలగించారు. నీడకోసం వేస్తున్న షెడ్ల కూడా ధ్వంసమ య్యాయి. పుష్క రాలతో కళకళలాడిన మట్టపల్లి క్షేత్రం నేడు మురకి కుప్పలతో చీకటి బంధం నడుమ భక్తులకు పుష్కర ఘాట్లు దర్శన మిస్తున్నాయి.






మట్టితో నిండిపోయిన దామరచర్లలోని అయ్యప్పఘాట్



గడ్డితో నిండిన దామరచర్లలోని పాతపోలీస్‌స్టేషన్‌ఘాట్



దేవరకొండ కాచరాజుపల్లి వద్ద ధ్వంసమైన కుళాయిలు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఏడాదికే.. అధ్వానం

- నిరుపయోగంగా పుష్కర ఘాట్లు
- ఆలయాల వద్ద ఘాట్ల పరిస్థితీ అంతే..
- కోట్లు వెచ్చించిన నిర్మాణాలు కనుమరుగు
- అంత్య పుష్కరాలపై స్పష్టత కరువు

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్వహించిన కృష్ణా పుష్కరాలకు ఏడాది పూర్తయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కృష్ణానదీ తీరంలో కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్లు ప్రస్తుతం అధ్వాన స్థితికి చేరాయి. పలుచోట్ల నిర్మించిన మరుగుదొడ్లు, తాగునీటి నల్లాలు ధ్వంసమయ్యాయి. కొన్ని ఘాట్ల వద్ద ఏర్పాటు చేసిన లైట్లు, రక్షణ కంచెను ఎత్తికెళ్లారు. ఇదిలా ఉండగా, శనివారంతో కృష్ణా పుష్కరాలు ఏడాది పూర్తి చేసుకోగా, అంత్య పుష్కరాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత కనిపించడం లేదు. పుష్కర ఘాట్ల పరిస్థితిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం

(నల్లగొండ/కనగల్/పీఏపల్లి/నేరేడుగొమ్ము/దామరచర్ల/మఠంపల్లిరూరల్/పాలకవీడు/పెద్దవూర)



పానగల్లులోని ఛాయాసోమేశ్వరాలయం ఘాట్

కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన పుష్కర ఘాట్లు ఏడాదికే అధ్వాన స్థితికి చేరిపోయాయి. కృష్ణమ్మ పుష్కరాలకు శనివారంతో ఏడాది పూర్తయిన విషయం తెలిసిందే. అయితే గోదావరి పుష్కరాలకు సంబంధించి ఏడాది తర్వాత అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రాల్లోని గోదావరి తీరంలో అంత్య పుష్కరాలను నిర్వహించారు. అయితే కృష్ణా పుష్కరాల విషయంలో మాత్రం అంత్య పుష్కరాలపై స్పష్టత కరువైంది. కొందరు వేద పండితులు ఈనెల 23లోపు లేదా సెప్టెంబర్ 12లోపు అంత్య పుష్కరాలు ఉంటాయని, కృష్ణాజలాల్లో భక్తులు పుణ్యస్థానం ఆచరించవచ్చని పేర్కొంటుండగా, అసలు కృష్ణా పుష్కరాల్లో అంత్య పుష్కరాలు ఉన్న దాఖలాలు లేవంటూ మరి కొందరు వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఇక తెలంగాణ ప్రభుత్వంతోపాటు అధికార యంత్రాంగం సైతం అసలు అంత్య పుష్కరాలు ఉన్నాయా.. ఉంటే ఎప్పుడు నిర్వహిస్తారు. లేకపోతే లేవని చెబితే భక్తుల్లో గందరగోళం తగ్గే అవకాశాలున్నాయి. కానీ, ప్రభుత్వం నుంచి సమాధానం కరువైంది. ఇదిలా ఉంటే గతేడాది ఆగస్టులో 12 నుంచి 23వరకు పుష్కరాలు నిర్వహించారు. ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో 127 కిలోమీటర్ల మేర కృష్ణానది పరివాహక ప్రాంతంలోని చారిత్రాత్మకమైన ప్రదేశాలు, దేవాలయాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 28పుష్కర ఘాట్లలో స్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. పీఏపల్లి మండలంతో పాటు నాగార్జునసాగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రెండు మూడు పుష్కరఘాట్లలో నీళ్లలేక వెలవెలబోయిన విష యం తెలిసిందే. అప్పటి ఉమ్మడి జిల్లాలోని చందంపేట, పీఏపల్లి, పెద్దవూర, దామరచర్ల, మట్టంపల్లి, నేరేడుచర్ల, మేళ్లచెరువు, నల్లగొండ, కనగల్ మండలాల్లో పుష్కరఘాట్లను ఏర్పాటు చేసిన విషయం విధితమే. కనగల్ మండ లంలోని దర్వేశిపురం, వాగులో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్లకు పుష్కరాలు ప్రారంభ మైన నాలుగు రోజులు తర్వాత కృష్ణాజలాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. దర్వేశిపురం గ్రామానికి జనం పోటెత్తగా కనగల్ వాగులో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్‌కు భక్తులు లేక వెలవెల బోవడంతో అప్పట్లో ఆ ఘాట్ ఏర్పాట్లపై విమర్శలు వచ్చాయి.

అప్పుడే అధ్వాన్నమైన నిర్మాణాలు

కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు అధ్వాన స్థితికి చేరాయి. నల్లగొండలోని కనగల్ ఛాయాసోమేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన ఘాట్ నిర్మాణంపై అప్పట్లో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఉన్న పనులనే సరిదిద్ది ఘాట్‌గా చూపించారని భక్తుల నుంచి ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం మరుగుదొడ్లకు డోర్లులేవు. అదే విధంగా గుడికి వచ్చే భక్తుల కోసం కొలనులో నీటి నిల్వలు లేకుండా పోతున్నాయి. మంచినీటి కోసం ఏర్పాటు చేసిన నిర్మాణాలు కూడా కానరాని పరిస్థితులు ఉన్నాయి. ఇక కనగల్ మండలంలో ఏర్పాటు చేసిన నిర్మాణాలు అద్వాన్న స్థితిలో ఉన్నాయి. 28ఘాట్లలో ప్రధానంగా దేవాలయాల ప్రాంతం వద్ద ఘాట్లనైనా పరిరక్షించినట్లయితే ప్రజలకు, భక్తులకు ఎంతగానో ఉపయోగం ఉండేది. కానీ, ఆ వైపుగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడంలేదు. దీంతో కోట్ల రూపాయలు వచ్చించి చేపట్టిన నిర్మాణాలన్నీ నామరూపం లేకుండాపోయిన పరిస్థితి ఉంది. రోడ్ల నిర్మాణాలు, కల్వర్టులు, ట్యాంక్‌లు, మంచినీటి పథకాల పైప్‌లైన్‌లు దెబ్బతిన్నాయి. నిర్మాణాలను కాపాడినట్లయితే దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎంతగానో ఉపయోగం ఉండేది. కానీ, అందుకు అనుగుణంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



చింతలపాలెంలో..




అడవిదేవులపల్లిలో రేకుల షెడ్డు



కనగల్‌వాగు బ్రిడ్జి వద్ద గల పుష్కరఘాట్

కోట్ల వ్యయం వృథా..

కృష్ణా పుష్కరాలకోసం గతేడాది ప్రభుత్వం ఆర్భాటంగా దేవరకొండ డివిజన్ కాచరాజు పల్లి, పెద్దమునిగల్, అజ్మాపురం గ్రామాల్లో రూ.300కోట్లతో పుష్కర ఘాట్లు ఏర్పాటు చేసింది. కృష్ణా పుష్కరాల సంభరాలు ముగిసి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఘాట్లు నిరుపయోగంగా మారడంతోపాటు భక్తులకోసం నిర్మించిన మరుగుదొడ్లు, మంచినీటి ట్యాంక్‌లు శిథిలావస్థకు చేరుకున్నాయి. భక్తులకు పుష్కర శోభ కనిపించడంలేదు. కోట్లాది రూపాయలతో తెలంగాణ ప్రభుత్వం ఆర్భాటంగా కృష్ణా పుష్కరాలు నిర్వహించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పుష్కరాల కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్‌లు, తాగునీటి నల్లాలు నిరుపయోగంగా మారాయి. పుష్కరాలు ముగియగానే వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పుష్కరాల సమయంలో ఆర్భాటంగా పనులు నిర్వహించినప్పటికీ నిరుపయోగంగా మారాయి. పెద్దమునిగల్‌లో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. కాచరాజుపల్లిలో మరుగుదొడ్ల ఆనవాళ్లు కూడా కనిపించడం లేదు. అజ్మా పురంలో పుష్కర ఘాట్లు శిథిలావస్థలో ఉన్నాయి. పుష్కరాల పుణ్యమా అని పెద్దమునిగల్, కాచరాజుపల్లి, అజ్మాపురం గ్రామాలకు రోడ్డు సౌకర్యం మెరుగుపడింది కానీ సౌకర్యాలు లేవు.



అడవిదేవులపల్లిలో మరుగుదొడ్ల దుస్థితి

గాలికి వదిలేసిన పుష్కరఘాట్

పాలకవీడు మండలంలోని మహంకాళిగూడెం వద్ద నిర్మించిన మహంకాళి పుష్కరఘాట్‌ను గాలికి వదిలివేశారు. పుష్కరఘాట్ వద్ద నిర్మించిన మరుగుదొడ్లు, మూత్రశాలలు, సీసీరోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గతేడాది వరదలు వచ్చినప్పుడు నీరు పైవరకు వచ్చాయి. వరద నీటికి మెట్లు కూడా శుభ్రం చేయకపోవడంతో ఆ అధ్వా నంగా తయారైంది. మరుగుదొడ్లు పూర్తిగా ధ్వంసమ య్యాయి. గత పుష్కరాల్లో కాకుండా 12ఏళ్ల క్రితం నిర్మించిన పుష్కరఘాట్ మాత్రం అలానే ఉంది. గతేడాది నిర్మించిన అన్ని పనులు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది కలెక్టర్ బోటింగ్ ప్రాంతం ఏర్పాటు చేస్తామని, ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మారుస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదు.



ధ్వంసమైన కట్టడాలు

గతేడాది ఆగస్టులో కృష్ణా పుష్కరాలు రావడంతో భక్తుల సౌకర్యార్థం సుమారు రూ.కోటితో నిర్మించిన పుష్కర ఘాట్ నిర్మాణాలు ధ్వంసమయ్యాయి. తాగునీటి కోసం నిర్మించిన కులాయిలు పూర్తిగా ధ్వంసం చేసి వాటి పైపులను, టైల్స్‌ను. మరుగుదొడ్ల పైకప్పు రేకులను దుండగులు ఎత్తుకెళారు. పుష్కరఘాట్‌లో భక్తులు స్నానాలు చేసేందుకు ఏర్పాటు చేసిన నల్లాలు కనిపించడం లేదు. అక్కడ ప్రస్తుతం నిర్మానుషంగా కనిపిస్తుంది.





పుష్కరఘాట్లకు ఏడాది పూర్తి

కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద, కనగల్ వాగు బ్రిడ్జి దిగువన నిర్మించిన పుష్కరఘాట్లకు ఏడాదికాలం పూర్తి అయ్యింది. గతేడాది కృష్ణా పుష్కరాల నేపధ్యంలో భక్తుల సౌకర్యార్థం దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయం సమీపంలో రూ 1.5 కోట్లు, కనగల్ వాగు బ్రిడ్జి దిగువన తిరుమలనాదుని ఆలయానికి చేరువలో రూ 1.5 కోట్ల నిదులతో వీటిని నిర్మించారు. అయితే 12 రోజుల పాటు కొనసాగిన పుష్కరాల్లో లక్షలాదిగా ఊహించని రీతిలో భక్తులు తరలివచ్చి ఆయా ఘాట్లలో పుణ్య స్నానాలను ఆచరించారు. పుష్కర ఘాట్ల వద్ద స్నానాలకు ఒకటి రెండు రోజులు నీటి కొరత ఏర్పడినప్పటికీ అనంత రం నీటికొరత లేకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దర్వేశిపురం పుష్కర ఘాట్‌ను సందర్శించి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా వుంటే దర్వేశీపురం ఆలయం వద్ద నిరుపయోగంగా ఉన్న పుష్కర ఘాట్‌ను భక్తుల స్నానాలకు కోనేరుగా మార్చేందుకు రూ.6లక్షల25 వేలను ఎండోమెంట్ అధికారులు కేటాయించారు. త్వరలో ఇందుకు సంబం ధించిన పనులు ప్రారంభించనున్నారు.




ఆర్భాటమే తప్పా పట్టించుకోవడం లేదు



పుష్కరాల సమయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆర్భాటం చేసి మంచినీటి ట్యాంక్‌లు నిర్మించారు. పుష్కరాలు ముగిసాక అని నిరుప యోగంగా మారాయి. దీంతో లక్షల రూపాయలు వృధా అయ్యాయి. వాటిని పట్టించుకునే నాథుడే లేడు. మంచినీటికి సొంతం ఇబ్బందులు పడుతున్నాం.

- అంజయ్య, పెద్దమునిగల్

కోట్ల నిధులు వృథా



పుష్కరాల అనంతరం పట్టించుకున్ననాథుడే లేడు. ఈ ఏడాది జిల్లా కలెక్టర్ వచ్చి అన్ని వసతులతో ఘాట్‌ను పునరుద్దరిస్తామని, ఘాట్ వద్ద బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గత ఏడాది కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఘాట్ అధ్వానంగా మారింది. కలెక్టర్ హామీని నెరవేర్చాలి.

- ఇంద్రకటంటి శ్రీను, పాలకవీడు

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్




రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పాలిమర్ ● ఎఒఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్‌ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)


పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and the second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively. If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$
$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$
$\Rightarrow P = ₹1600$
When interest compounded half-yearly,
C.I $= 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$
$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$
$= 1600 \times \frac{34481}{160000} = ₹\,344.81$
S.I $= \frac{1600\times2\times10}{100} = ₹\,320$
∴ Required difference
$= 344.81 - 320 = ₹\,24.81$

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5} = 25$ days.
Let Alka x days to complete the work.
$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$
$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$
$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$
$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.
$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$
$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$
$\Rightarrow 2x^2 + x - 3 = 0$
$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$
$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$
$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$
Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$
$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$
$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$
∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168
Cost of coffee per kg $= \frac{462}{11} = ₹\,42$
∴ Cost of 2.5 kg wheat
$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹\,12.5$

5. (5) Required probality
$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$
$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics
$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$
Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$
∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$
$= 57.48\% \approx 57\%$

7. (2) Required total
$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$
$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together
$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$
Total no. of students who like Mathematics and Biology together
$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$
∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics
$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$
= 351
No. of students who like Hindi
$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$
∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km
ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution
$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.
$\Rightarrow \pi d = \frac{11}{5}$
$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$
$\Rightarrow d = 0.7$ m
We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P
∴ S. P $= 50000 \times \frac{95}{100}$
= ₹ 47,500
S.P of members
$= 47{,}500 \times \frac{85}{100} = ₹40{,}375$
and additional discount for cash payment
$= 40{,}375 \times \frac{97}{100}$
= ₹ 39,163.75
∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour
$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$
The part of tank filled by pipe B and C in 1 hour
$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$
So, the part of tank filled up in 2 hrs
$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$
Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$
$= \frac{13}{15}$
∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$
So, the empty part of tank will be filled up by pipe A and B.
∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$
$= \frac{1}{2}$ hours
∴ Total time taken $= 4+\frac{1}{2} = 4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.
టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.
టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.
పరీక్ష ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.
కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు
గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32
ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18
ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7
క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200
రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: http://dme.telangana.gov.in



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి



APRIL
WORD SEARCH



a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS

showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం






పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చు'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.

ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా' అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.


టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి





చెప్పగలరా?



విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX 10.45,1.45,4.45,10.30

ASIAN - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20
INOX - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00


సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

కొనసా..గుతున్న భగీరథ


నీటిశుద్ధి కేంద్ర నిర్మాణ పనులు


నత్తనడకన సాగుతున్న కెమికల్ హౌజ్ నిర్మాణ పనులు


ట్రాక్టర్‌లో తరలిస్తున్న కలప

మిర్యాలగూడ రూరల్: ప్రభుత్వ పథకాలు కొంత మందికి వరంగా మారాయి.. అధికారులు రాజకీయ నాయకుల అండదండల కోసం అర్హులు చాస్తూ పనుల ప్పగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్‌భగీరథ పనుల నిర్వహణలో అధికారులు, కాట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరుతో రైతులు నానా రకులుగా ఇబ్బందులకు గురవుతున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు శుద్ధజలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మండలంలోని అవంతీపురం వద్ద మిషన్ భగీరథ పనులు ప్రారంభించారు. 2015 సెప్టెంబర్‌లో పథకం మంజూరు కాగా 2016 ఫిబ్రవరిలో అవంతీపురంలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న నిజాం షుగర్స్ లిమిటెడ్‌కు చెందిన 23.30 ఎకరాల్లో రూ.1.485 కోట్లతో నీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు చేపడుతున్నారు. 2017డిసెంబర్ నాటికి భగీరథ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో చేపడుతున్న తీరు లక్ష్య సాధన దిశగా లేవనే ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి.

అవంతీపురం వద్ద నిర్మిస్తున్న 90మిలియన్ లీటర్ల శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు జరుగుతునాయి. ఏడాదికి 1.2 మిలియన్ లీటర్ల నీటిశుద్ధి చేయ గల కెపాసిటి ఇక్కడ నిర్మించే కేంద్రానికి ఉంటుంది. అదేవిధంగా రా వాటర్ సంప్ నిర్మాణం జరుగుతుండగా స్లాబ్ పనులు నిర్మాణాలు ఇప్పటివరకు ప్రారంభంకాలేదు. కెమికల్‌హౌజ్ నిర్మాణ పనులు అతంత మాత్రంగానే సాగుతున్నాయి. అధికారులు తెలుపుతున్న వివరాల ప్రకారం 75శాతం పనులు పూర్తయినట్లు వివరిస్తూన్నారు. పైపులైను పనులు కృష్ణానది నుంచి 40.73కిలోమీటర్లు ఉండగా 39.7 కిలోమీటర్లు పూర్తయినట్లు చేబుతున్నారు. కాల్వపల్లి గట్టుమీద నిర్మిస్తున్న ట్యాంకు నిర్మాణం పనులు చేపడుతున్నారు. అవంతీపురం నుంచి కాల్వపల్లి వరకు చేపట్టిన పైపులైన్లు పనులు ఇప్పటికే సాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్లాంట్‌లో నిర్మిస్తున్న వాటర్‌ట్యాంక్ మీటర్ పొడవు అధికంగా నిర్మించారు. అధిక భాగాన్ని తొలగించేందుకు తిరిగి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ట్యాంకు ఎత్తును కటింగ్‌చేసే సమయంలో నాణ్యతకు బీటలువారే అవకాశం లేకపోలేదు.

రైతులకు తప్పని తిప్పలు...

కృష్ణానది నుంచి అవంతీపురం నీటిశుద్ధి కేంద్రం నిర్మాణం వరకు, కాల్వపల్లి, సూర్యాపేట వరకు చేపడుతున్న పైపులైను నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తున్న సబ్‌కాంట్రాక్టర్ల తీరుతో రైతులు తిప్పలు పడుతున్నారు. వ్యవసాయ భూముల్లో నుంచి పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టిన అనంతరం పూడ్చివేత, చదును చేయడం, రాళ్లు తొలగించిన ప్రదేశాల్లో యధావిధిగా వ్యవసాయానికి అనుకూలంగా భూమిని తయారుచేయాల్సి ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయం చేసుకునేందుకు సమయం ఆసన్నమైందని సంబధిత కాంట్రాక్టర్లు, అధికారులను వేడుకున్న ఫలితం లేక కొంతమంది సొంత ఖర్చులతో భూమి చదును చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

అంతేకాకుండా పనుల్లో అడ్డుగా ఉన్న భారీ స్థాయి బండరాళ్లను రోడ్డుకు పక్కగా వేయడంతో రాత్రివేళల్లో ఏ ప్రమాదం సంభవించిన ప్రాణాలు మిగలవనే అందోళనలో సుబ్బారెడ్డిగూడెం గ్రామస్తులు ఉన్నారు. ఒక్క ప్రదేశమని చెప్పుకుండా ఎక్క డ చూసిన మధ్యలో నిలిచిపోయిన పైపులైను పనులతో పూడ్చివేత చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంతా ఆ.. అధికారి చేతుల్లోనే...!

మిషన్ భగీరథ నిర్మాణ పనులను పరివేక్షించేందుకుగానూ ప్రత్యేకంగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని నియమించారు. పథకం పనులు ప్రారంభంనుంచి స్థానిక రాజకీయ పలుకుబడి కలిగి ఉన్న నాయకులకు అండదండగా ఉంటూ అంతాతనే అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణ పనులు చేపడుతున్న సబ్‌కాంట్రాక్టర్ల బిల్లులు కావాలంటే తాను చెప్పిందే చేయాలనే విధంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో ఇసుక, ప్లాంట్‌లో చేపట్టే చిన్న చిన్న కాంట్రాక్టు పనులను తన సంబంధించిన వ్యక్తులకే ఇస్తున్నారని ఆరోపణలున్నాయి. 23 ఎకరాల్లో ఉన్న వృక్షాలను నరికి కలపను నేరెడుచర్లకు చెందిన ఓ వ్యాపారికి విక్రయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిని వివరణ కోరగా రూ. 13వేలకు విక్రయించి డిపాజిట్ చేసినట్లు తెలిపారు. భారీ వృక్షాల విలువ 13 వేల రూపాయలతో పేర్కొనడం పట్ల పలు రకాల అనుమానాలు లేవనెట్టుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లు పనులు చేసే సమయంలో నానా రకాలుగా ఇబ్బందులు పెడుతుండడంతో అమ్యామ్యాలు చెల్లించుకుంటూ పనులు చేపట్టాల్సిన పరిస్థితులు నెలకొందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

జిల్లా సంఘటన కార్యదర్శి వెంకటాచలం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాచలం

మిర్యాలగూడ టౌన్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా బూత్ స్థాయినుంచి కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాదూరి కరుణ, జిల్లా సంఘటన కార్యదర్శి వెంకటాచలం అన్నారు. పట్టణంలోని విజేత కళాశాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మిర్యాలగూడ మునిసిపాలిటి పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలపై పట్టణ కమిటీ సభ్యులతో చర్చించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు యాదగిరి, జె. కమలాకర్‌రెడ్డి, దళితమోర్చ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రమేష్, బీజేవైఎం అధ్యక్షుడు బంటు గిరి, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి కే. సరిత, చిలుకూరి శ్యామ్, సతీష్, శివశంకర్, గోపి, ఉమాశంకర్, అభి, నక్క రవిబాబు, కార్తిక్ రెడ్డి, అంజి పాల్గొన్నారు.

కోదండరాం అరెస్టు అప్రజాస్వామికం

మునుగోడు: రాజకీయ జేఏసీ చైర్మన్ కోదండరాంను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పలువురు నాయకులు ఖండించారు. కోదండరాం అరెస్టును నిరసిస్తూ శనివారం మునుగోడులో రాజకీయ జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని మాయమాటలతో అందలం ఎక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ వాదులను అణిచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా తమ అనుచిత చర్యలను ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. లేకుంటే ప్రజలను చైతన్యం చేసి ఆందోళనలను ముమ్మరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ నర్సింహాచారి, సుర్గి చలపతి, చాపల శ్రీను, గుర్రాల నాగయ్య, వెంకటేశ్వర్లు, కొమ్ము మల్లేశం, పెరుమాల రామలింగయ్య, లింగస్వామి, సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● కోదండరాంను పోలీసులు అరెస్టు చేయడాన్ని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నెల్లికంటి సత్యం ఖండించారు. శనివారం ఆయన ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దమణకాండను ప్రదర్శిస్తూ ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని విమర్శించారు. నియంత పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు తిరగబడుతారని హెచ్చరించారు.

ఈసీసీఈపై అవగాహన



తల్లులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చండూరు: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల విషయ పరిజ్ఞానంపై శనివారం మండల కేంద్రంలోని 7 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పిల్లల ప్రవర్తనా తీరు ఆధారంగా వారికి మార్కులను కెటాయించి, గ్రేడింగ్‌లను ఇస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. అనంతరం ప్రోగ్రెసీవ్ రిపోర్టుకు సంబంధించిన వివరాలను చూపించారు. కార్యక్రమంలో టీచర్లు సునిత, కేధారి, విజయ నిర్మల, జగదీశ్వరి, మణెమ్మ, సునిత పాల్గొన్నారు.

'నియంతలా వ్యవహరిస్తున్న కేసీఆర్'


సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి

మిర్యాలగూడ: సీఎం కేసీఆర్ ప్రతిపక్షాలపై నియంతలా వ్యవహరిస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పరిపాలన కొనసాగిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 15 నుంచి 31వరకు సీపీఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, సకాలంలో పంట రుణాలు అందక దేశవ్యాప్తంగా 22వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడగా, వారిలో 4వేల మంది తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూ, ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించేందుకు ప్రభుత్వం పోలీస్‌శాఖ ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్, మాలి పురుషోత్తంరెడ్డి, జగదీశ్‌చంద్ర, సయ్యద్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

మిర్యాలగూడ టౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైన ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న వారికి వేతనాలను పెంచడం సరికాదని ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి మాలె మహిపాల్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల కాలంలో నిర్వహించిన ఉన్నతా విద్యా పరీఓలు, నియామక పరీక్షలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. తప్పుడు నిర్ణయాలతో నిరుద్యోగులను టీపీపీఎస్సీ అయోమయానికి గురిచేస్తోందని, చైర్మన్ ఘంటా చక్రపాణి పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడ్డడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడన్నారు. ఈ నేపథ్యంలో టీపీపీఎస్సీ చైర్మన్ వేతనాన్ని సీఎం కేసీఆర్ పెంచడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతన బకాయిలు విడుదల చేయడంలో తాత్సారం కనబరుస్తున్న ప్రభుత్వం వేతన పెంపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. సమావేశంలో ఏబీవీపీ నాయకులు అజయ్, వివేక్, శివరాజ్, భవానీ, భరత్, సతీష్, ఉపేందర్, నాగరాజు, సాయి, శివ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

శాలిగౌరారం: పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో అక్షిత అనే మహిళకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును అందజేసి మాట్లాడారు. పేదల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శాలిగౌరారం మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందించే అసిఫ్‌నెహర్ కాల్వ నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, అయితగోని వెంకన్న పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

గంజి హరీష్‌కుమార్, ఎంపీడీవో, శాలిగౌరారం

ఆంధ్రజ్యోతి: ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుకు చివరి తేది ఎప్పుడు?

ఎంపీడీవో: మండలంలో ఎస్సీ యువతీ, యువకులు రుణాల కోసం ఈనెల 15 చివరి తేది.

ఆంధ్రజ్యోతి: రుణాలకు ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి?

ఎంపీడీవో: అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని, సంబంధిత పత్రాలనుఎంపీడీవో కార్యాలయంలో అందజేశాలి.

ఆంధ్రజ్యోతి: మండలానికి ఎన్ని యూనిట్లు మంజూరయ్యాయి?

ఎంపీడీవో: మండలంలో 19 గ్రామాలకు గాను 63 యూనిట్లు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మూడో విడత హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?


ఎంపీడీవో: మూడో విడత హరితహారంలో 7లక్షల 60 వేల మొక్కలు నాటాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 34 వేల మొక్కలు నాటాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో పంచాయతీ కార్యదర్శుల కొరత ఉందా?

ఎంపీడీవో: మండలంలో 19 గ్రామపంచాయతీలకు గాను 12 క్లస్టర్లు ఉన్నాయి. ఏడుగురు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ఐదు ఖాళీలు ఉన్నాయి.

●శాలిగౌరారం

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు..



దొనబండ వద్ద బురదమయమైన రోడ్డు

శాలిగౌరారం: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పలు రోడ్లు దెబ్బతిన్నాయి. ఫలితంగా గుంతలమయంగా మారి వర్షం నీటితో నిండి ఉన్నాయి. మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులు మాత్రం పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. శాలిగౌరారం అంబేద్కర్ చౌరస్తా నుంచి బైరవునిబండ వెళ్లే రోడ్డులో దొనబండ ఎక్స్‌రోడ్డు వద్ద వర్షం నీరు నిలిచి రోడ్డంతా శిథిలమైంది. పెద్ద గుంత ఏర్పడి రాకపోకలకు అంతరాయమేర్పడుతుంది. శాలిగౌరారం గ్రంథాలయం వద్ద పంచాయతీరాజ్ రోడ్డు కూడా దెబ్బతిన్నది. ఈ మార్గాల్లో వెళ్లే వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. ఆకారం గాంధీనగర్‌లో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. పావురాలగూడెం-ఊట్కూరు రోడ్డులో పలు చోట్ల రోడ్డు దెబ్బతిని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లను పరిశీలించి మరమ్మతు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రోడ్లను మరమ్మతు చేయాలి



మండలంలోని పలు రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి. ఈ రోడ్లపై ప్రయాణించాలంటే ఇబ్బందిగా మారింది. గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే మరమ్మతు చేపట్టాలి.

-తాందారి వెంకటేష్, శాలిగౌరారం

కష్టపడి చదవి అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే

నకిరేకల్: విద్యార్థులు కష్టపడి చదివి అన్నిరంగాలలో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6, 7, 8తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం ఉచితంగా ఏకరూప దుస్తులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెండెం ధనలక్ష్మి సదానందం, ఎస్ఎంసీ చైర్మన్ ఎస్‌కే.షబానా, హెచ్ఎం. సుమిత్ర, ఎంపీటీసీలు యానాల శేఖర్‌రెడ్డి, రాచకొండ వెంకన్న, ఉపాధ్యాయులు చల్మరాజు, తిరుమలయ్య పాల్గొన్నారు.



యూనిఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

వైద్యచికిత్సల కోసం ఆర్థిక సాయం

పట్టణంలోని 1వ వార్డుకు చెందిన టీఆర్ఎస్ కార్యకర్త కే. వెంకన్నకు పక్షవాతం రావడంతో వైద్యచికిత్స కోసం ఎమ్మెల్యే వేముల వీరేశం రూ.10వేల నగదును ఆర్థిక సహాయం అందజేశారు. వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండ వెంకన్న, ఉప సర్పంచ్ మంగినపల్లి రాజు, శిగశ్రీను, చింతల యాదయ్య, చంద్రమౌళి, కొండ రాములు, రామ్ బ్రహ్మమ్, శివకుమార్, కొండ సరిత ఉన్నారు.

ఎస్సీ సబ్‌ప్లాన్, రైతుల రుణాలు సకాలంలో ఇవ్వాలి

నకిరేకల్: ఎస్సీ సబ్‌ప్లాన్, విద్యార్థుల ఉచిత నిర్బంధ విద్య, రైతులకు సబ్సిడీ రుణాలు ప్రభుత్వం సకాలంలో అందించాలని అంబేద్కర్ ఇండియన్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు మేడి నర్సింహారావు అన్నారు. పట్టణంలో సోమవారం జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరవుతున్న పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో జాతీయ ప్రధానకార్యదర్శి గుండ్లపల్లి అంజయ్య, ఏర్పుల తాజేశ్వర్, చింతల పెద్దులు, కోక లక్ష్మయ్య, నకిరేకంటి వెంకన్న, ఇంద్రకంటియేసుదాసు, పాపయ్య, కత్తుల మురళీ తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ తాగునీరు : ఎంపీపీ

అమ్మనబోలు (నార్కట్‌పల్లి): మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎంపీపీ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి అన్నారు. మండలంలోని అమ్మనబోలులో మిషన్ భగీరథ కింద నిర్మించనున్న వాటర్‌ట్యాంక్ పనులకు శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ పైళ్ల మదసూధన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుణ్‌కుమార్, బొడిగె భరత్, కొమ్ము గిరి పాల్గొన్నారు.

అక్కెనపల్లి పీహెచ్‌సీ తనిఖీ: అంతకుముందు అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిష్టర్, ఔషధాల నిల్వ రోగులకు పంపిణీ రికార్డులను పరిశీలించారు. గైర్హాజరైన సిబ్బంది కారణాలు తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలందించాలని వైద్యాధికారి ప్రవీణ్‌కు సూచించారు.

శాంతిమార్చ్‌ను విజయవంతం చేయాలి

నార్కట్‌పల్లి: దేశంలో కొంతమంది మతతత్వ వాదుల కారణంగా ముస్లీంలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఈనెల 13న జమియత్ ఉలమా ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో నిర్వహించే శాంతి మార్చ్‌ను జయప్రదం చేయాలని ముస్లీం మతపెద్ద మౌలానా ఇస్మాల్, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.మాసూమ్‌ఫరీఖలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మజీద్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ దేశంలో శాంతి, ప్రేమ నెలకొల్పేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సమావేశంలో నన్నేసాహెబ్, కరీం ఖాన్, ఇమామ్ ఖాన్, సాదత్ అలి, ఆసిఫ్, రఫీ, అజీజ్, షమీమ్, మేడి హరికృష్ణలు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

కట్టంగూర్ : నిరుద్యోగ యువతీ యువకులకు జిఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నారని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలని ఎంపీపీ కొండా లింగస్వామి కోరారు. శిక్షణలో పాల్గొనే అభ్యర్థులు ఈ నెల 14న నకిరేకల్ లోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

కూరగాయల ధరలు

కిలో: దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోకరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - నేను రాజు నేనే మంత్రి
-వెంకటేశ్వర - జయ జానకి నాయక

చిట్యాల

సుజన - ఫిదా

యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో హరితహారం

ఎల్లారెడ్డిగూడెం (నార్కట్‌పల్లి): అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పాదాల గుడి వద్ద శనివారం హరితహారం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండూరు శంకరయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు దాసారపు శేఖర్, ప్రధాన కార్యదర్శి దండు శంకర్, సభ్యులు దండు నాగరాజు, మేడి సైదులు, గాదరి రమేశ్, కోళ్ల సైదులు, ఇసరం శివ , అశోక్, అజీమ్, రవీందర్‌రెడ్డి, శివాజి, లోకేశ్ పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిగూడెంలో పాదాల గుడి వద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం

కోదండరాం అరెస్టు అప్రజాస్వామికం

శాలిగౌరారం: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నిర్విరామ కృషి చేసిన కోదండరాంను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండ్లపల్లి కొమురయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న కోదండరాం అంటే ప్రభుత్వానికి ఎందుకంత భయమని ప్రశ్నించారు. నాయకులు నరిగె నర్సింహ, గూని వెంకటయ్య, చింత ధనుంజయ్య, శంకరయ్య, కె.లింగయ్య, జో.అశోక్ ఆయన వెంట ఉన్నారు.

ఉద్యమాలు చేసిన వారిపై దాడులు అమానుషం

నకిరేకల్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం శ్రమించి ఉద్యమాలు నడిపిన నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం దాడులు చేయించడం అమానుషం అని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర నాయకురాలు చెరుకు లక్ష్మి అన్నారు. పట్టణంలోని తెలంగాణ ఇంటి పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రం కోసం కొట్లాడిన వారికి రాష్ట్రప్రభుత్వం న్యాయం చేయడం లేదన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు బొల్లెపల్లి అంజయ్య, చింతమల్ల వెంకటేష్, లింగంపల్లి నవీన్, బయ్య కృష్ణ, జిల్లా సంపత్, ముక్కాముల శ్రీనివాస్, పందిరి శ్రవణ్, నర్సింగ్‌రాజు, సురేష్ పాల్గొన్నారు.


పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

నకిరేకల్: పట్టణంలోని ఐరిస్ ఫ్లోరెర్స్ ప్లే స్కూల్‌లో శనివారం చిన్నారులు ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జరుపుకున్నారు. చిన్నారులు శ్రీ కృష్ణ గోపికల వేషధారణలతో పలువురిని అకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నోముల కవిత మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




చిన్ని కృష్ణులు, గోపికమ్మల వేషధారణలో చిన్నారులు

కొనసా..గుతున్న భగీరథ



నీటిశుద్ధి కేంద్ర నిర్మాణ పనులు



నత్తనడకన సాగుతున్న కెమికల్ హౌజ్ నిర్మాణ పనులు



ట్రాక్టర్‌లో తరలిస్తున్న కలప

మిర్యాలగూడ రూరల్: ప్రభుత్వ పథకాలు కొంత మందికి వరంగా మారాయి.. అధికారులు రాజకీయ నాయకుల అండదండల కోసం అర్హులు చాస్తూ పనుల పృగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్‌భగీరథ పనుల నిర్వహణలో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరుతో రైతులు నానా రకులుగా ఇబ్బందులకు గురవుతున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు శుద్ధజలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మండలంలోని అవంతీపురం వద్ద మిషన్ భగీరథ పనులు ప్రారంభించారు. 2015 సెప్టెంబర్‌లో పథకం మంజూరు కాగా 2016 ఫిబ్రవరిలో అవంతీపురంలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న నిజాం షుగర్స్ లిమిటెడ్‌కు చెందిన 23.30 ఎకరాల్లో రూ.1.485 కోట్లతో నీటి శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు చేపడుతున్నారు. 2017డిసెంబర్ నాటికి భగీరథ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో చేపడుతున్న తీరు లక్ష్య సాధన దిశగా లేవనే ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి.

అవంతీపురం వద్ద నిర్మిస్తున్న 90మిలియన్ లీటర్ల శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు జరుగుతునాయి. ఏడాదికి 1.2 మిలియన్ లీటర్ల నీటిశుద్ధి చేయగల కెపాసిటి ఇక్కడ నిర్మించే కేంద్రానికి ఉంటుంది. అదేవిధంగా రా వాటర్ సంప్ నిర్మాణం జరుగుతుండగా స్లాబ్ పనులు నిర్మాణాలు ఇప్పటివరకు ప్రారంభంకాలేదు. కెమికల్‌హౌజ్ నిర్మాణ పనులు అతంత మాత్రంగానే సాగుతున్నాయి. అధికారులు తెలుపుతున్న వివరాల ప్రకారం 75శాతం పనులు పూర్తయినట్లు వివరిస్తూన్నారు. పైపులైను పనులు కృష్ణానది నుంచి 40.73కిలోమీటర్లు ఉండగా 39.7 కిలోమీటర్లు పూర్తయినట్లు చేబుతున్నారు. కాల్వపల్లి గట్టుమీద నిర్మిస్తున్న ట్యాంకు నిర్మాణం పనులు చేపడుతున్నారు. అవంతీపురం నుంచి కాల్వపల్లి వరకు చేపట్టిన పైపులైన్ల పనులు ఇప్పటికే సాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్లాంట్‌లో నిర్మిస్తున్న వాటర్‌ట్యాంక్ మీటర్ పొడవు అధికంగా నిర్మించారు. అధిక భాగాన్ని తొలగించేందుకు తిరిగి ప్రయత్నాలు సాగిస్తున్నారు. ట్యాంకు ఎత్తును కటింగ్‌చేసే సమయంలో నాణ్యతకు బీటలువారే అవకాశం లేకపోలేదు.

రైతులకు తప్పని తిప్పలు...

కృష్ణానది నుంచి అవంతీపురం నీటిశుద్ధి కేంద్రం నిర్మాణం వరకు, కాల్వపల్లి, సూర్యాపేట వరకు చేపడుతున్న పైపులైను నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తున్న సబ్‌కాంట్రాక్టర్ల తీరుతో రైతులు తిప్పలు పడుతున్నారు. వ్యవసాయ భూముల్లో నుంచి పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టిన అనంతరం పూడ్చివేత, చదును చేయడం, రాళ్ల తొలగించిన ప్రదేశాల్లో యధావిధిగా వ్యవసాయానికి అనుకూలంగా భూమిని తయారుచేయాల్సి ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయం చేసుకునేందుకు సమయం ఆసన్నమైందని సంబధిత కాంట్రాక్టర్లు, అధికారులను వేడుకున్న ఫలితం లేక కొంతమంది సొంత ఖర్చులతో భూమి చదును చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

అంతేకాకుండా పనుల్లో అడ్డుగా ఉన్న భారీ స్థాయి బండరాళ్లను రోడ్డుకు పక్కగా వేయడంతో రాత్రివేళల్లో ఏ ప్రమాదం సంభవించిన ప్రాణాలు మిగలవనే అందోళనలో సుబ్బారెడ్డిగూడెం గ్రామస్తులు ఉన్నారు. ఒక్క ప్రదేశమని చెప్పుకుండా ఎక్క డ చూసిన మధ్యలో నిలిచిపోయిన పైపులైను పనులతో పూడ్చివేత చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంతా ఆ.. అధికారి చేతుల్లోనే...!

మిషన్ భగీరథ నిర్మాణ పనులను పరివేక్షించేందుకుగానూ ప్రత్యేకంగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని నియమించారు. పథకం పనులు ప్రారంభంనుంచి స్థానిక రాజకీయ పలుకుబడి కలిగి ఉన్న నాయకులకు అండదండగా ఉంటూ అంతాతనే అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణ పనులు చేపడుతున్న సబ్‌కాంట్రాక్టర్ల బిల్లులు కావాలంటే తాను చెప్పిందే చేయాలనే విధంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో ఇసుక, ప్లాంట్‌లో చేపట్టే చిన్న చిన్న కాంట్రాక్టు పనులను తన సంబంధించిన వ్యక్తులకే ఇస్తున్నారని ఆరోపణలున్నాయి. 23 ఎకరాల్లో ఉన్న వృక్షాలను నరికి కలపను నేరెడుచర్లకు చెందిన ఓ వ్యాపారికి విక్రయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిని వివరణ కోరగా రూ. 13వేలకు విక్రయించి డిపాజిట్ చేసినట్లు తెలిపారు. భారీ వృక్షాల విలువ 13 వేల రూపాయలతో పేర్కొనడం పట్ల పలు రకాల అనుమానాలు లేవనెట్టుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లు పనులు చేసే సమయంలో నానా రకాలుగా ఇబ్బందులు పెడుతుండడంతో అమ్యామ్యాలు చెల్లించుకుంటూ పనులు చేపట్టాల్సిన పరిస్థితులు నెలకొందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

జిల్లా సంఘటన కార్యదర్శి వెంకటాచలం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాచలం

మిర్యాలగూడ టౌన్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా బూత్ స్థాయినుంచి కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాదూరి కరుణ, జిల్లా సంఘటన కార్యదర్శి వెంకటాచలం అన్నారు. పట్టణంలోని విజేత కళాశాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మిర్యాలగూడ మునిసిపాలిటి పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలపై పట్టణ కమిటీ సభ్యులతో చర్చించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు దొండపాటి వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు యాదగిరి, జె. కమలాకర్‌రెడ్డి, దళితమోర్చ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల రమేష్, బీజేవైఎం అధ్యక్షుడు బంటు గిరి, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి కే. సరిత, చిలుకూరి శ్యామ్, సతీష్, శివశంకర్, గోపి, ఉమా శంకర్, అభి, నక్క రవిబాబు, కార్తిక్ రెడ్డి, అంజి పాల్గొన్నారు.

నియంతలా వ్యవహరిస్తున్న కేసీఆర్: జూలకంటి



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి

మిర్యాలగూడ: సీఎం కేసీఆర్ ప్రతిపక్షాలపై నియంతలా వ్యవహరిస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పరిపాలన కొనసాగిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 15 నుంచి 31వరకు సీపీఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, సకాలంలో పంట రుణాలు అందక దేశ వ్యాప్తంగా 22వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడగా, వారిలో 4వేల మంది తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూ, ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించేందుకు ప్రభుత్వం పోలీస్‌శాఖ ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. కోదండరాం లాంటి జేఏసీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్, మాలి పురుషోత్తంరెడ్డి, జగదీశ్‌చంద్ర, రామ్మూర్తి, సయ్యద్, పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలను బలోపేతం చేయాలి



ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మిర్యాలగూడ అర్బన్ : గురుకుల పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం చేసిన పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరంగి రాము అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన ఏఐఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైందన్నారు. శాస్త్రీయ విద్యావిధానం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. జీఎస్టీ తరహాలో విద్య, వైద్యాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్య వర్గ సభ్యులు దామెర సైదులు, సీహెచ్. విజయ్‌కుమార్, నాగరాజు, రవి, శ్రీలత, సౌందర్య, సందీప్, లావణ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


నాణ్యమైన భోజనం అందించాలి

మిర్యాలగూడ టౌన్: ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించే విధంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ సైదులు కోరారు. పట్టణంలోని బీసీ హాస్టల్‌ను శనివారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కొరవడడంతో దోమల వ్యాప్తి అధికమవుతుందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వినోద్‌యాదవ్, రాంప్రసాద్, సందీప్, సుధీర్, శేఖర్, అజయ్, అనిల్, శివశంకర్, రమేష్, వెంకి, మురళీ, రాము, రాజేష్, రవి పాల్గొన్నారు.

‘సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం’

మిర్యాలగూడ టౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైన ప్రభుత్వం విమర్శలు ఎదుర్కొంటున్న వారికి వేతనాలను పెంచడం సరికాదని ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి మాలె మహిపాల్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల కాలంలో నిర్వహించిన ఉన్నతా విద్యా పరీఓలు, నియామక పరీక్షలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. తప్పుడు నిర్ణయాలతో నిరుద్యోగులను టీపీపీఎస్సీ అయోమయానికి గురిచేస్తోందని, ఛైర్మన్ ఘంటా చక్రపాణి పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడ్డడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడన్నారు. ఈ నేపధ్యంలో టీపీపీఎస్సీ ఛైర్మన్ వేతనాన్ని సీఎం కేసీఆర్ పెంచడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతన బకాయిలు విడుదల చేయడంలో తాత్సారం కనబరుస్తున్న ప్రభుత్వం వేతన పెంపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. సమావేశంలో ఏబీవీపీ నాయకులు అజయ్, వివేక్, శివరాజ్, భవానీ, భరత్, సతీష్, ఉపేందర్, నాగరాజు, సాయి, శివ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



ఆదివారం 13 ఆగస్టు 2017


సత్యనారాయణ వ్రతాలు చేస్తున్న భక్తులు


ద్వారకా తిరుమల ఈవో త్రినాధరావుకు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదాద్రి క్షేత్రం.. భక్తజన సంద్రం

- నిండిన దర్శన క్యూలైన్లు
- దర్శనాలకు 3 గంటల సమయం
- సందడిగా ఆలయ తిరువీధులు.. సేవా మండపాలు


స్వామివారికి ప్రత్యేక పూజలు


క్యూలైన్లలో భక్తులు

యాదాద్రి టౌన్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం శనివారం యాత్రాజనుల పూజల సందడి నెలకొంది. రెండో శనివారం సెలవురోజు కావడంతో రాష్ట్ర నలుమూలలనుంచి భక్తజనులు అధికసంఖ్యలో ఇష్టదేవుడి దర్శనాలకోసం క్షేత్ర సందర్శనకు తరలివచ్చారు. దీంతో ఆలయం, ఆలయ తిరువీధులు, దర్శన క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. స్వామివారి ధర్మ దర్శనాల్లో సుమారు 3గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. యాత్రాజనులు అధికసంఖ్యలో ఆర్జిత సేవోత్సవాల్లో కుటుంబసమేతంగా పాల్గొనడంతో ఆలయ మండపాల్లో సందడి వాతావరణం నెలకొంది. స్వామివారి నిత్యకల్యాణోత్సవాల్లో రికార్డుస్థాయిలో సుమారు 114 జంటలు, 466 జంటలు వ్రతపూజల్లో కుటుంబసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రద్దీ దృష్ట్యా వాహనాలను కొండపైకి అనుమతించకపోవడంతో వాహనాలను కొండకింద తులసీకాటేజ్ ప్రాంతంలో పార్కింగ్‌చేసి ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలలో కొండపైకి చేరుకున్నారు. అదేవిధంగా స్వామివారిని శనివారం ద్వారకా తిరుమల కార్యనిర్వహణాధికారి త్రినాథరావు దర్శించకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆయనకు అర్చకులు ఆలయ మండపంలో ఆశీర్వచనం నిర్వహించారు.

పాతగుట్ట ఆలయంలో...

అనుబంధ పాతగుట్ట ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. ప్రధానాలయం పునర్ నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో పాతగుట్ట ఆలయంలో కొలువైన స్వయంభువులను యాత్రాజనులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామికి అభిషేకం, అర్చనలు, నిత్యకల్యాణోత్సవాలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగగా భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

శాస్త్రోక్తంగా నిత్య పూజలు

యాదాద్రీశుడికి ఆలయంలో శనివారం నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. వేకువజామునే స్వయంభువులను, బాలాలయ కవచమూర్తులను ఆరాధనలు చేశారు. ఆలయమండపంలో ఉత్సమూర్తులను పాలతో అభిషేకించి తులసి దళాలతో అర్చించారు. అనంతరం సుదర్శనహోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో చేపట్టారు. ఆలయంలో అష్టోత్తరం, వ్రత మండపంలో సత్యదేవుడి వ్రత పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి ఆస్థానపరంగా ఆరాధించిన అర్చకులు ఉపఆలయంలోని చరమూర్తులను కొలిచారు.

ఆలయ ఘాట్‌రోడ్‌కు మరమ్మతులు

యాదాద్రి ఆలయ నిర్మాణ పనుల నేపథ్యంలో భారీ వాహనాలు రాకపోకలు, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆలయ మొదటి ఘాట్‌రోడ్డులో పగుళ్లు వచ్చి దెబ్బతినడంతో శనివారం మరమ్మతులు చేపట్టారు. ఆర్‌ఆండ్‌బీ అధికారుల పర్యవేక్షణలో ఘాట్‌రోడ్‌లో రహదారి పునర్ నిర్మాణ పనులు కొనసాగాయి. కార్యక్రమంలో ఆర్ ఆండ్ బీ డీఈ వెంకటేశ్వర్‌రావు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు ఉన్నారు.


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

స్వామివారి నిత్య ఆదాయం : రూ.16.04లక్షలు

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తులనుంచి 16 లక్షల 04 వేల 309 రూపాయల ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.1,71,266, ప్రత్యేక దర్శనాలద్వారా రూ.3,28,550, వ్రతపూజల ద్వారా రూ.2,33,000, కల్యాణకట్ట ద్వారా రూ.48,000, గదుల విచారణశాఖ వ్రతపూజల ద్వారా రూ. 1,71,100, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.5,29,535, శాశ్వతపూజల ద్వారా రూ. 22,812 వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

మొక్కలు పర్యావరణాన్ని రక్షిస్తాయి

నాగార్జునసాగర్ : మొక్కలు పర్యావరణాన్ని కాపాడుతాయని ఎస్పీ ఎన్.ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం జనమైత్రి పోలీసు ఆధ్వర్యంలో సాగర్ పైలాన్ పాత పోలీస్‌గ్రౌండ్‌లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు చట్టాన్ని రక్షించడంతో పాటు చెట్లను కూడా రక్షిస్తారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా 3000మొక్కలు నాటారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాంగోపాల్‌రావు, హాలియా, సాగర్ సీఐలు పార్థసారధి, ఆదిరెడ్డి, సాగర్ ఎస్సై గౌరునాయుడు, ఏఎస్ఐ రాజు, డ్యాంఎస్‌ఈ రమేష్, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సాగర్‌ను సందర్శించిన జిల్లా జడ్జి

నాగార్జునసాగర్ : నల్లగొండ జిల్లా సీనియర్ జడ్జి ప్రభాకర్ రావు శనివారం కుటుంబ సమేతంగా సాగర్ సందర్శనకు వచ్చారు. మధ్యాహ్నం సాగర్‌కు చేరుకున్న ఆయనకు సాగర్ ఎస్ఐ గౌరునాయుడు ఘనస్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి అనంతరం ప్రధాన డ్యాం, గ్యాలరీలు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, బుద్ధవనంలను తిలకించారు. సాయంత్రం తిరిగి నల్లగోండకు బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట ఎస్ఐ గౌరునాయుడు, పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ, హోంగార్డు శ్రీను, డ్యాం సిబ్బంది వీరయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

అలసత్వం ప్రదర్శించొద్దు : కలెక్టర్


పనుల తీరుపై అధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

మిర్యాలగూడ రూరల్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు సమయానుకూలంగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. డబుల్ బెడ్‌రూం, మిషన్ భగీరథ నిర్మాణ పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. శనివారం మండలంలోని ఆలగడప, కొత్తగూడెం గ్రామాల్లోని డబుల్ బెడ్‌రూం నిర్మాణ పనులు, అవంతీపురం వద్ద మిషన్‌భగీరథ పనులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొదటి విడత డబుల్ బెడ్‌రూంలు 2000 మంజూరు కాగా, 600 గృహ నిర్మాణాలు గ్రౌండింగ్ ఉన్నట్లు పేర్కొన్నారు. రెండవ విడతలో 6000 గృహాలకు ప్రతిపాదనలు పంపగా, 4000మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గానికి 1000గృహాలు మంజూరు కాగా, అర్బన్ ఏరియాకు 400, రూరల్ ఏరియాకు 600మంజూరైనట్లు తెలిపారు. మిషన్ భగీరథ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కిషన్‌రావు, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు వెంకట్‌రెడ్డి, బ్రహ్మంబాబు, ఆర్‌అండ్‌బీ ఎస్పీ బాలస్వామి ఉన్నారు.

వేములపల్లి : మండల పరిధిలోని శెట్టిపాలెం, మొల్కపట్నం గ్రామాల పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను శనివారం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథపనులను ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోపు పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్‌డీఈ బ్రహ్మంబాబు, ఏఈ సంపత్, వెంకట్‌రెడ్డి, గౌరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులు పక్కాగా ఉండాలి

మిర్యాలగూడ : ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో తహసీల్దార్లు మండల పరిధిలోని రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తిచేసి రికార్డులు పక్కాగా ఉండేవిధంగా రెవెన్యూ యంత్రాంగం పని చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. శనివారం మిర్యాలగూడ, వేములపల్లి మండలాల్లో మిషన్‌భగీరథ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించేందుకు వచ్చిన కలెక్టర్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మూడు, నాలుగు దశాబ్దాలుగా భూముల రీసర్వే జరగకపోవడంతోపాటు రికార్డులు సక్రమంగా లేకపోవడంతో గ్రామాల్లో అనేక వివాధాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆర్డీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయిలో వీఆర్వోలు రెవెన్యూ రికార్డులను సరిచేయడంతో పాటు అవసరమైన చోట భూములను సర్వే చేసి ఏ రైతు పేరిట ఎంత భూమి ఉన్నదో హద్దులతో సహా రికార్డుల్లో పొందుపర్చాలని సూచించారు. ఆయనవెంట ఆర్డీవో బి.కిషన్‌రావు, స్థానిక తహసీల్దార్ ఎం.కృష్ణారెడ్డి, డీటీ రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



పెరిగిన మూసీ నీటిమట్టం

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టు నీటిమట్టం మరో రెండు అడుగులు పెరిగింది. తుఫాను ప్రభావంతో ఎగువ నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం వారం రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రానికి 634.50 అడుగులుగా ఉన్న ప్రాజెక్టు నీటిమట్టం శనివారం సాయంత్రానికి 636.50అడుగులుగా నమోదైంది. ఎగువ నుంచి 1800 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నట్లు డ్యాం సిబ్బంది తెలిపారు.